విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:159 | volume: 1, Issue:159 | మంగళవారం 06 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00

# "మేడారం మహా జాతర" పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్:**తెలంగాణ శాసనసభలో మేడారం మహా జాతర సందడి నెలకొంది. ప్రపంచ ప్రఖ్యాత ఆదివాసీ జాతర అయిన మేడారం మహా జాతర పోస్టర్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ ప్రాంగణం మేడారం జాతర వాతావరణంతో కళకళలాడింది.నిపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, దేవాదాయ ధర్మాదాయ అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్తో పాటు పలువురు మంత్రులకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికలను అందజేశారు.నిఈ సందర్భంగా మేడారం ఈఓ వీరస్వామి, సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఇతర పూజారులు ఆలయ సంప్రదాయం ప్రకారం కంకణం కట్టి, కండువా కప్పి, బంగారం అందజేసి ప్రముఖులను మహా జాతరకు ఆహ్వానించారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు మేడారం జాతర విశిష్టతను కొనియాడారు.నిఈ నెల 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మేడారం అభివృద్ధికి ప్రభుత్వం రూ.230 కోట్లతో విస్తృత పనులు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ నెల 19న సమ్మక్క సారలమ్మల గద్దెలు, ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించనున్నారు.నిసరికొత్తగా అభివృద్ధి చేస్తున్న మేడారం ఆలయ ప్రాంగణం మరో వెయ్యి సంవత్సరాల పాటు నిలిచేలా పూర్తిగా రాతి కట్టడాలతో నిర్మాణం జరుగుతోంది. సమ్మక్క సారలమ్మల త్యాగాలు, ఆదివాసీ చరిత్ర ప్రతిబింబించేలా ద్వారాలు, ప్రహరీలు రూపొందించారు. ఆదివాసీ సంస్కృతి, ఆధ్యాత్మికత, ఆధునికత సమ్మేళనంగా మేడారం మహా జాతరకు సన్నాహాలు జరుగుతున్నాయి.నిఏటా లక్షల సంఖ్యలో భక్తులు హాజరయ్యే మేడారం మహా జాతరకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులకు అధికారికంగా ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఆహ్వానం అందుకున్న ప్రముఖులు ఆదివాసీల అతిపెద్ద జాతరకు తప్పకుండా హాజరవుతామని భరోసా ఇచ్చారు.

## తెలంగాణలో జనసేన కమిటీల రద్దు తాత్కాలిక కమిటీల నియామకం



**హైదరాబాద్** :తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కీలక నిర్ణయం తీసుకున్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని పలు కమిటీలను రద్దు చేసి, వాటి స్థానంలో తాత్కాలిక కమిటీలను నియమించనున్నారు.నిఈ నిర్ణయంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కమిటీలు, వీరమహిళ విభాగం, యువజన విభాగం, విద్యార్థి విభాగ కమిటీలను రద్దు చేశారు. వాటి స్థానంలో కొంతమంది సభ్యులతో తాత్కాలిక కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ తాత్కాలిక కమిటీలు ముప్పై రోజుల పాటు పనిచేస్తాయని పార్టీ వర్గాలు వెల్లడించాయి.నితాత్కాలిక కమిటీ సభ్యులు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో, అలాగే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు వందల వార్డుల్లో పర్యటించనున్నారు. ప్రతి ప్రాంతం నుంచి కనీసం ఐదుగురు సభ్యులతో జాబితాను సిద్ధం చేసి పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకురావడం వారి ప్రధాన బాధ్యతగా ఉంటుంది.నిఈ ప్రక్రియ పూర్తైన అనంతరం పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేలా నూతన కమిటీలను ప్రకటిస్తామని జనసేన నాయకత్వం స్పష్టం చేసింది. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి ఈ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించారు.

## ఏబీవీపీ దేశభక్తి ఉద్యమమే విద్యార్థి లోకానికి దిక్సూచి




**శంషాబాద్:**శంషాబాద్‌లో నిర్వహించిన అఖిల భారత విద్యార్థి పరిషత్ 44వ రాష్ట్ర మహాసభల్లో కేంద్ర సహాయక మంత్రి బండి సంజాయ్ పాల్గొని ప్రసంగించారు. విద్యా రంగ సమస్యలపై గత 75 సంవత్సరాలకు పైగా నిరంతరంగా పోరాడుతున్న ఏబీవీపీ చరిత్ర విద్యార్థి లోకానికి మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు.నినక్సల్స్ బెదిరింపులను ఎదుర్కొని, వారు ఎగరేసిన నల్లజెండాలను దించి జాతీయ జెండాలను రెపరెపలాడించిన ఏబీవీపీ కార్యకర్తల ధైర్యసాహసాలను బండి సంజాయ్ ప్రత్యేకంగా గుర్తు చేశారు. దేశభక్తి, జాతీయవాద భావజాలంతో పనిచేసే ఏకైక విద్యార్థి సంఘం ఏబీవీపీనేనని అన్నారు.నిజాతీయవాద అంశాలు, సరిహద్దు భద్రత, ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామమందిర నిర్మాణం వంటి జాతీయ అంశాలపై ఏబీవీపీ చేసిన పోరాటాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన వ్యాఖ్యానించారు. విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా, దేశ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.నిఈ మహాసభలకు ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రావుల కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, కర్నె రామచందర్, గీతాసింగ్, భీమనపల్లి శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా పానగల్‌కు చెందిన సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్‌కు 'జనమంచి గౌరీశంకర్ జీ యువ పురస్కార్'ను ప్రదానం చేసి, ఆయన సేవలను కొనియాడారు.

## స్వదేశీ నౌకా సామర్థ్యంలో కీలక ముందడుగు

- ఐసీజీఎస్ 'సముద్ర ప్రతాప్'ను ప్రారంభించిన రక్షణ మంత్రి...
- కాలుష్య నియంత్రణలో భారత్‌కు కొత్త శక్తి...

**గోవా, జనవరి 5:** భారత్ నౌకా నిర్మాణం, సముద్ర భద్రతలో స్వావలంబన దిశగా మరో కీలక ముందడుగు వేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గోవాలో భారత తీర రక్షక దళానికి చెందిన కాలుష్య నియంత్రణ నౌక ఇండియన్ కోస్ట్ గార్డ్కు చెందిన 'సముద్ర ప్రతావ్'ను అధికారికంగా ప్రారంభించారు.గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ నిర్మించిన రెండు కాలుష్య నియంత్రణ నౌకలలో ఇది మొదటిది. గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ తయారు చేసిన ఈ నౌక 60 శాతం కంటే ఎక్కువ స్వదేశీ భాగాలతో నిర్మించబడడం విశేషం. ఇది భారత్‌లో పూర్తిగా దేశీయంగా రూపకల్పన చేసిన తొలి కాలుష్య నియంత్రణ నౌకగా చరిత్ర సృష్టించింది.'సముద్ర ప్రతాప్' ప్రస్తుతం భారత తీర రక్షక దళంలోనే అతిపెద్ద నౌకగా నిలిచింది. సముద్రంలో చమురు లీకులు, పారిశ్రామిక కాలుష్య ఘటనల సమయంలో తక్షణ స్పందన కోసం ఈ నౌక కీలకంగా పనిచేయనుంది. పర్యావరణ పరిరక్షణతో పాటు సముద్ర భద్రతను మరింత బలోపేతం చేయడమే దీని లక్ష్యం.ఈ నౌక ప్రారంభం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి నౌకా రంగంలో మరింత బలం చేకూరిందని రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. స్వదేశీ సాంకేతికతతో తయారైన ఈ తరహా నౌకలు భవిష్యత్తులో భారత సముద్ర శక్తిని మరింత విస్తరించనున్నాయని పేర్కొన్నారు.




## ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ



**న్యూఢిల్లీ:** ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో కీలక ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ నేత హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా తిరస్కరించింది.నిహరీష్ రావు విచారణకు అనుమతించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, ఆ విజ్ఞప్తిని కోర్టు తోసిపుచ్చింది. దీంతో ఈ దశలో హరీష్ రావును విచారించేందుకు అనుమతి లేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.నిఈ పరిణామంతో ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో తెలంగాణ ప్రభుత్వానికి గట్టి న్యాయపరమైన అడ్డంకి ఎదురైంది. కోర్టు తీర్పుతో కేసు దిశపై రాజకీయ, న్యాయ వర్గాల్లో విస్తృత చర్చ మొదలైంది.నిఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం తదుపరి న్యాయపరమైన చర్యలపై సమీక్ష చేయనున్నట్లు సమాచారం. మరోవైపు, సుప్రీం కోర్టు నిర్ణయం రాజకీయంగా కూడా కీలకంగా మారింది.

## ఎన్‌సీసీ శిబిరాన్ని సందర్శించిన భారత ఉప రాష్ట్రపతి



**న్యూఢిల్లీ, జనవరి 5 :** భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ జగదీప్ ధన్‌కర్ ఎన్‌సీసీ శిబిరాన్ని సందర్శించి, క్యాడెట్ల నుంచి ఘనంగా అందించిన గార్డ్ ఆఫ్ ఆనర్‌ను పరిశీలించారు. అనంతరం హాల్ ఆఫ్ ఫేమ్‌ను సందర్శించిన ఆయన, ఎన్‌సీసీకి ఉన్న గొప్ప వారసత్వం, సాధించిన విజయాలు, కాలక్రమంలో సంస్థ ఎదిగిన తీరుపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా యువ ఆపద మిత్ర పథకం, డ్రోన్ శిక్షణ వంటి ఆధునిక కార్యక్రమాలను ప్రదర్శించిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ఉప రాష్ట్రపతి పరిశీలించారు. విపత్తుల సమయంలో యువతను ముందుండి నిలబెట్టేలా సిద్ధం చేయడంలో ఎన్‌సీసీ కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. ఆధునిక సాంకేతికతను స్వీకరిస్తూ యువతలో నైపుణ్యాలను పెంపొందించడం అభినందనీయమని వ్యాఖ్యానించారు.క్యాడెట్లు ప్రదర్శించిన ఉత్సాహభరిత సాంస్కృతిక కార్యక్రమాలు ఉప రాష్ట్రపతిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

## వీర జవాన్ కుటుంబానికి సీఆర్‌పీఎఫ్ అండ



**సమస్తిపూర్ (బిహార్):**దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన సీఆర్‌పీఎఫ్ వీర జవాన్, ఇన్‌స్పెక్టర్ కౌసల్ కుమార్ మిశ్రాకు కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఉన్నతాధికారులు ఘన నివాళులు అర్పించారు. సీఆర్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ జీపీ సింగ్తో పాటు బలగానికి చెందిన సీనియర్ అధికారులు బిహార్ రాష్ట్రం సమస్తిపూర్ జిల్లాలోని రహీంపూర్ గ్రామాన్ని సందర్శించారు.నిఝార్ఖండ్‌లోని సారండా అడవులు, చైబాసా ప్రాంతంలో అక్టోబర్ 10, 2025న జరిగిన ఐఈడీ పేలుడులో తీవ్రంగా గాయపడిన కౌసల్ కుమార్ మిశ్రా, చికిత్స పొందుతూ ఢిల్లీలోని ఎయిమ్స్‌లో అక్టోబర్ 30, 2025 తెల్లవారుజామున మృతిచెందారు. ఆయన దేశ రక్షణలో చేసిన త్యాగాన్ని సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారులు స్మరించారు.నిఈ సందర్భంగా డీజీ సీఆర్‌పీఎఫ్ వీర నారి (వీర జవాన్ భార్య)తో పాటు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కుటుంబానికి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల కుటుంబాల పట్ల సీఆర్‌పీఎఫ్ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.నిఇన్‌స్పెక్టర్ కౌసల్ కుమార్ మిశ్రా త్యాగం దేశానికి చిరస్మరణీయమని, ఆయన చూపిన ధైర్యసాహసాలు భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు. సీఆర్‌పీఎఫ్ కుటుంబం మొత్తం ఆయన కుటుంబంతో కలిసి నిలుస్తుందని ఈ సందర్భంగా వెల్లడించారు.

## ఆర్ ఎం పి, పి ఎం పి జిల్లా కార్యవర్గ సభ్యునిగా సుదర్శన్



**కొడిమ్యాల:జనవరి 05 మన వార్త ప్రతినిధి** జగిత్యాల జిల్లా ఆరెఎంపీ,పిఎంపీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన సురుగు సుదర్శన్ నియమించిన జిల్లా అధ్యక్షులు కుసుమ శెంకర్ తన నియామకానికి సహకారం అందించిన కొడిమ్యాల మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గారికి సంగ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

## సర్పంచ్ ఉప సర్పంచ్లను సన్మానించిన విశ్రాంత ఉద్యోగులు....



**చిన్న శంకరంపేట జనవరి 5 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గౌస్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ భానుప్రసాద్లను షాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గౌస్ మాట్లాడుతూ పలు సమస్యలను ఆయన దృష్టి తీసుకుపోయారు విశ్రాంత ఉద్యోగుల సంఘానికి సహకరించాలని ఆయన కోరారు, సర్పంచ్ చంద్రశేఖర్ ఉపసర్పంచ్ భాను ప్రసాద్ లను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తానని గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు విద్యాసాగర్ మండల అధ్యక్షులు md గౌస్, ఎల్లబోయిన యాదగిరి, తుమ్మ విశ్వనాథం. వెంకట్ రాములు, గాండ్ల శ్రీరాములు, ఈరు నాయక్, కిష్టయ్య, రాణి, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ జీవన్ రెడ్డిని సన్మాణించిన అంబేద్కర్ సంఘం సభ్యులు



**కొడిమ్యాల:జనవరి 05 మన వార్త ప్రతినిధి** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డిని మరియు పాలకవర్గ వార్డు సభ్యులను అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం సన్మానిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడిమ్యాల గ్రామపంచాయతీలోని అన్ని వార్డుల్లో డ్రైనేజీలు వీధి బల్బులు చెత్తా ఎలాంటి సమస్యలు లేకుండా ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడు బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ బీఎస్పీ నాయకులు పెంట మల్లేశం పెంట రామయ్య కొత్తూరి సతీష్ సాయి నగేష్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## ఇథనాల్ ఫ్యాక్టరి అనుమతి వెంటనే రద్దు చేయాలి

**-ప్రజావాణిలో కలెక్టర్ కీ దరఖాస్తునీ అందజేసిన...**
**-గ్రామ పంచాయితీ పాలకవర్గం...**

**బెజ్జంకి,జనవరి 5(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ గ్రామ రెవెన్యూ పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామ చివారులో సర్వేనెంబర్ 557,559,561లో నిర్మిస్తున్న గ్రీన్ వేస్ బయో ఎనర్జీ (ఇథనాయిల్) ప్రైవేట్ లిమిటెడ్ అనుమతి నీ రద్దు చేయాలని గుగ్గిళ్ళ గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గం సిద్దిపేట ప్రజావాణిలో కలెక్టర్ హైమవతి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోతారం గ్రామ చివారులో ఏర్పాటు చేసిన వైట్ ఫీల్డ్ పరిశ్రమ ఇథనాయిల్ ఫ్యాక్టరీ ఈ యొక్క ఫ్యాక్టరీ నడుస్తున్న క్రమంలో భారీ ఎత్తున్న శబ్ద కాలుష్యం ఏర్పడుతుందని,గుగ్గిళ్ల, పోతారం గ్రామాలలోనీ ఈ రెండు ఫ్యాక్టరిల చుట్టూ సుమారు 10 గ్రామాల పరిధిలో భూసారం దెబ్బతిని పంటలు పండక ఎడారిగా మారి అవకాశం ఎక్కువగా ఉందని, కంపెనీ నుండి వేడుపడే విష వాయువుల వలన ప్రజల ప్రాణాలకు ముక్కు వాటిల్లే ప్రమాదం ఉందని, భూగర్భ జలాలు అడుగంటిపోయి త్రాగునీరు సాగునీరు పంటల ప్రభావం పడి ప్రజలు జీవించలేని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. కలెక్టర్ స్పందించి ఈ యొక్క పరిశ్రమ అనుమతులు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య, ఉపసర్పంచ్ దుగ్యాన్ని లావణ్య,కొంకటి సంపత్, పంతంగి వెంకటేష్ గౌడ్, ర్యాకం అనిత,సీత రేణుక,గుగ్గిళ్ల లావణ్య,పోతూ భూలక్ష్మి, దూశెట్టి రాజిరెడ్డి, కొంకటి సురేష్, కొంకటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో దరఖాస్తులు చేసుకోండి

**-టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ ఎల్కతుర్తి ప్రిన్సిపల్ ఏ .హేమలత...**

**ఎల్కతుర్తి జనవరి 5 మన వార్తా ప్రతినిధి** ఎల్కతుర్తి మండల పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను , 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ ఏ. హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు 2025 డిసెంబర్ 21 నుండి 2026 జనవరి 21 వరకు పూర్తిగా ఆన్లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు సంబంధించిన ఈ ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 22న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు విద్యార్థి సంతకం చేసి వివరాలు సమర్పించాల్సిందిగా పేర్కొన్నారు. ఆన్లైన్ దరఖాస్తుల కోసం సమీపంలోని మీసేవ కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.




## గిరిజన మహిళలకు ఐటిడీఏ ఆధ్వర్యంలో చిన్న పరిశ్రమల ప్రోత్సాహం ప్రాజెక్ట్ అధికారి రాహుల్

**భద్రాచలం, జనవరి 5. ( మన వార్త ప్రతినిధి).** ఆదివాసి గిరిజన మహిళలు స్వశక్తితో చిన్న తరహా పరిశ్రమలను నెలకొల్పి జీవనోపాధి పొందడంతోపాటు ఇతర మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. సోమవారం భద్రాచలంలోని ఐటిడీఏ కార్యాలయ ప్రాంగణంలో చర్ల మండలంలోని సున్నం గుంపు గ్రామానికి చెందిన "శ్రీముత్యాలమ్మ" జాయింట్ లయబిలిటీ గ్రూప్ గిరిజన మహిళలకు లక్ష రూపాయల విలువగల విప్పపువ్వుతో ఆహార పదార్థాలు తయారు చేసే సామాగ్రిని ఐటిడీఏ అందజేసింది. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన గిరిజన కుటుంబాలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి: ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్



**భద్రాచలం, జనవరి 05. ( మన వార్త ప్రతినిధి).** మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనం తప్పనిసరిగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ అధికారులు కృషి చేయాలని ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. సోమవారం జరిగిన గిరిజన దర్బార్లో ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత యూనిట్ అధికారుల ద్వారా త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు గృహాలు, సాగుభూసమస్యలు, వ్యక్తిగత రుణాలు, ఉపాధి శిక్షణలు, విద్యుత్ సౌకర్యాలు తదితర ప్రయోజనాలు సమర్థవంతంగా అందేలా యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. దర్బార్లో గిరిజనులు పోడు భూముల పట్టాలు, సోలార్ కనెక్షన్లు, మత్స్యకార సొసైటీల సమస్యలు, కిరాణా షాపులు లేదా ఫ్యాన్సీ స్టోర్ల కోసం రుణాలు, దీర్ఘకాలిక రోగాల చికిత్సకు ఆర్థిక సహాయాల మాదిరి పలు సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. అలాగే ఉపాధి, భూ సమస్యలు, ఇళ్లు, లాప్టాప్లు వంటి వ్యక్తిగత అభ్యర్థనలు కూడా వచ్చాయి. ఐటీడీఏ అధికారులు అన్ని దరఖాస్తులను ఆన్లైన్ రిజిస్టర్లో నమోదు చేసి, విడతల వారీగా అర్హులైన గిరిజనులకు పథక ప్రయోజనాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ప్రాజెక్టు అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏపీఓ పవర్ వేణు, ఏడీఎంహెచ్ఓ సైదులు, డిటిఆర్ఓ ఎఫ్.ఆర్. లక్ష్మీనారాయణ, ఎఫ్డీసీ ఉదయ్కుమార్, పివిటిజి అధికారి గన్యా, జేడీఎం హరికృష్ణ, హౌసింగ్ ఏఈ హేమంత్తో పాటు పలు విభాగాల అధికారులు విజయలక్ష్మి, భార్గవి, జోగారావు, మోహన్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, లింగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రనగర్లో తొలి అడుగు...



**-మహిళా సమైక్య భవనముకు శ్రీకారం చుట్టిన సర్పంచ్...**
**-భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు...**
**-కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసిన సర్పంచ్ అంబాల రాజు...**

**ఎల్కతుర్తి జనవరి 5 మనవార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలం ఇంద్రనగర్ గ్రామంలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం సోమవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అంబాల రాజు ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు.నిఈ సందర్భంగా సర్పంచ్ అంబాల రాజు మాట్లాడుతూ మహిళా సమైక్య భవనం ద్వారా గ్రామంలోని మహిళలకు అభివృద్ధి అవకాశాలు మరింత మెరుగవుతాయని, మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నిఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరే లావణ్య రవీందర్ వార్డు సభ్యులు కడారి సుధాకర్ నక్క రాకేష్ కడారి విమేజా గ్రామపంచాయతీ కార్యదర్శి గబ్బెట స్వామి కోరే ఐలుమల్లు ఇద్దయ్య కోరే కుమార్ గొర్రె శ్యామల స్వప్న రాధ కొమురమ్మతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## భూక్య జంపన్న ఆధ్వర్యంలో విజయవంతమైన మెగా జాబ్ మేళా



**ములుగు జిల్లా జనవరి0 మన వార్త ప్రతినిధి5** ములుగు జిల్లా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా జిల్లాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపే దిశగా నిర్వహించిన ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతమైంది. 22 ప్రముఖ కంపెనీల భాగస్వామ్యంనిఈ మెగా జాబ్ మేళాకు జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు పాల్గొనడం విశేషం. వివిధ రంగాలకు చెందిన సంస్థలు యువతీ-యువకుల నైపుణ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించి, ఉద్యోగ అవకాశాలపై స్పష్టత ఇచ్చాయి. గ్రామీణ ప్రాంత యువతకు పెద్ద కంపెనీలతో నేరుగా ఇంటర్వ్యూ అవకాశం కల్పించడం ఈ మేళాకు ప్రత్యేకతగా నిలిచింది. ని-- జిల్లా నలుమూలల నుంచి యువత వెల్లువనిములుగు జిల్లా పరిధిలోని ఏటూర్ నాగారం, కన్నాయిగూడెం, వెంకటాపూర్, మల్లంపల్లితో పాటు పలు మండలాలు, గ్రామాల నుంచి సుమారు 223 మంది యువతీ-యువకులు ఈ జాబ్ మేళాకు హాజరయ్యారు. విద్యార్హతలు, సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ను ఆధారంగా చేసుకుని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. దీనిలో వివిధ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూల అనంతరం 45 మంది అభ్యర్థులు ఎంపిక కావడం మేళా విజయాన్ని చాటింది. ముఖ్యంగా ఎంపికైన వారిలో కొంతమందికి వెంటనే అపాయింట్మెంట్ లెటర్లు అందజేయడం యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఇది జాబ్ మేళా నమ్మకాన్ని మరింత బలపరిచింది. నియువతలో ఆశల నిర్వాహకుల్లో సంతృప్తినిగ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాల కొరత ఉన్నప్పటికీ, ఇలాంటి జాబ్ మేళాల ద్వారా యువతకు భవిష్యత్తుపై ఆశ కలుగుతుందని అభ్యర్థులు అభిప్రాయపడ్డారు. మొదటిసారి పెద్ద కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖీ మాట్లాడే అవకాశం లభించిందని పలువురు యువకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ ములుగు జిల్లా యువత ఉద్యోగాల కోసం వేరే ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి రాకుండా, జిల్లాలోనే ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యం అని అన్నారు. ఇలాంటి మెగా జాబ్ మేళాలను నిరంతరం నిర్వహిస్తాం" అని స్పష్టం చేశారు.

# గుడిపేట గ్రామపంచాయతీకి టీవీ వితరణ



**మల్యాల: జనవరి 05(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండలం గుడిపేట గ్రామపంచాయతీకి ఓ దాత ఎల్ఈడి టీవీని వితరణ చేశారు. గ్రామానికి చెందిన కుసుమ సంధ్య గణేష్ 32 ఇంచుల ఎల్ఈడి టీవీని సర్పంచ్ ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డికి సోమవారం అందజేశారు. కాగా, గ్రామంలోని సీసీ కెమెరాల మానిటరింగ్ కోసం ఈ టీవీని వినియోగించుకోనున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాతను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకృష్ణ, ఉప సర్పంచ్ గొట్టె నరేష్, గ్రామ ప్రజలు ఉన్నారు.

## కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ సమక్షంలో బి.అర్. యస్.పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

**కల్వకుర్తి జనవరి 5 మన వార్తా ప్రతినిధి** కడ్తాల్ మండలం గడ్డమీదతండగ్రామ పంచాయితీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రవి నాయక్ ఈరోజు బి అర్ యస్ పార్టీలో చేరడం జరిగింది. గడ్డ మీది తండా సర్పంచ్ చిట్టి రమేష్ ఆధ్వర్యంలో కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ సమక్షంలో బి. ఆర్.ఎస్.పార్టీలోకి రావడం జరిగింది. ఈసందర్భంగా గడ్డమీది తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రవి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేస్తుందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరు పేద గిరిజనులకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అలాగే కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ కడ్తాల్ మండల కేంద్రంలో చేస్తున్న ఎన్నో సేవ కార్యక్రమాలు చూసి గడ్డమీది తండా సర్పంచ్ చిట్టి రమేష్ ఆధ్వర్యంలో కడ్తాల్ మాజీ జెడ్పిటిసి సమక్షంలో బి. ఆర్.ఎస్.పార్టీలోకి రావడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సేవ్య నాయక్. శీను నాయక్. మాజీ ఉపసర్పంచ్ రమణ నాయక్. వార్డు సభ్యులు దేవుల నాయక్. లక్ష్మణ్ నాయక్. సోమ్లా నాయక్. సరియా నాయక్. భీమన్ నాయక్. బన్సీనాయక్. మోహన్ నాయక్. రవి నాయక్. సక్రు నాయక్. పవన్ నాయక్. నవీన్ నాయక్. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## దెందుకూరు గ్రామ అభివృద్ధే లక్ష్యం గా సిసి రోడ్లు కి భూమి పూజ

**-సర్పంచ్ పగిడిపల్లిశ్రీనివాసరావు...**

**మధిర, జనవరి5(మనవార్త):** మధిరమండలం దెందుకూరు గ్రామంలో సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు, గ్రామంలోని వార్డు2,, 7 వార్డులలో ఉన్న సమస్యలను వార్డు మెంబర్ల ద్వారా తెలుసుకొని సిసి రోడ్లు కి భూమి పూజ చేశారు. మిగిలిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని వారు హామీ ఇచ్చారు. ప్రజలు నేరుగా



వినిపించిన అంశాల్లో కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో గ్రామస్తుల్లో సానుకూల స్పందన కనిపించింది. ఈ సందర్భంగా సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, వార్డులలో ఉన్న ప్రతి సమస్యను వార్డు మెంబర్లు లేదా గ్రామస్తులు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాయల ఝాన్సీ వరలక్ష్మి,వార్డు మెంబర్లు తోట సీతారామయ్య,బండి శివ, పగిడిపల్లి వెంకటేశ్వర్లు పగిడిపల్లి కిషోర్ సుగ్గల నగేష్, పగిడిపల్లి నాగరాణి,గద్దల మహాలక్ష్మి, గ్రామ కార్యదర్శి భాస్కర్ గ్రామ శాఖ వూట్లరాంబాబు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంగయ్య, రాయల ప్రసాద్,గుర్రం వీరయ్య, యడ్లపల్లి వెంకటేశ్వర్లు,అద్దంకి కృష్ణయ్య,మంగమూడి వెంకటేశ్వరరావు,య డ్లపల్లి పురుషోత్తం,మాజీ ఎంపిటిసి పగిడిపల్లి వెంకటేశ్వర్లు,మాజీ సొసైటీ డైరెక్టర్ నన్నేబోయిన గంగరాజు,భూక్య శ్రీకాంత్, షేక్ హుస్సేన్, బండి లక్ష్మయ్య, షేక్ మస్తాన్,పగిడిపల్లి దినేష్, తదితరులుపాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సమావేశం



**ఎల్కతుర్తి జనవరి 5 మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఎల్కతుర్తి అంగన్వాడి మొదటి కేంద్రంలో ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య ఉ పసర్పంచ్ కొడిశాల రాజు పాల్గొన్నారు అంగన్వాడీ టీచర్ అంబాల విజయ ఆధ్వర్యంలో పూలబోతులతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో అక్షయపాత్ర భోజనం బాలమృతం కోడిగుడ్లు సకాలంలో అందుతున్నాయా అనంతరం అందరికీ అందుతున్నాయ అని తల్లులను అడిగి తెలుసుకున్నారు 0 నుండి 5 సంవత్సరాల వయసు గల పిల్లలకు బరువులు తీసే విధానాన్ని పరిశీలించారు అంగన్వాడి కేంద్రం ద్వారా అందుతున్న పౌష్టికాహారం ఎదిగే పిల్లలతో పాటు గర్భవతులు బాలింతలు తల్లులు క్రమం తప్పకుండా అంగన్వాడి నుండి అందుతున్న పోషకాహారులను తీసుకోవాలని సూచించారు అంగన్వాడీ కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారం కోసం సహకరిస్తానని అన్నారు అంగన్వాడి మొదటి కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం టీచర్ అంబాల విజయ చేస్తున్నటువంటి కార్యక్రమాలు చాలా బాగున్నాయని కేంద్రంలో వివిధ రకాల ఆట వస్తువులతో పాటు చాలా పరిశు భ్రంగా ఉందని అభినందించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య ఎంఈఓ సత్యనారాయణ ఉప సర్పంచ్ గొడిశాల రాజు వార్డు సభ్యులు శనిగరపు సాహూ శనిగరపు స్వరూప నాంపల్లి మమతల కమిటీ సభ్యులు అంబాల రూప అంబాల జమున కావ్య లావణ్య సుమలత రమాదేవి అనుష శ్రావణి గర్భవతులు తల్లులు పిల్లలు పాల్గొన్నారు

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన గోలి సంతోష్





**గజ్వేల్ జనవరి 05 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వార్డుల పునర్విభజనలో పూర్తి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలి సంతోష్ సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శివాలయం కాలనీవాసులు పాత 17వ వార్డు సభ్యులతో కలిసి వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలి సంతోష్ మాట్లాడుతూ, గతంలో శివాలయం కాలనీ 17వ వార్డు రెండు వార్డులలో కలవడం వల్ల అభివృద్ధికి ఆమేడ దూరంలో ఉందని ఇప్పుడు అది కాస్త 6 వ వార్డ్, 13వ వార్డు, 17వ వార్డు అంటూ కాలనీ విచ్ఛిన్నం చేసే ప్రయత్నం జరిగిందని దయచేసి అధికారులు ఏదో ఒక వార్డులో శివాలయం కాలనీని ఏర్పాటు చేయాలని, వార్డుల పునర్విభజనలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో వివిధ వార్డుల్లో కూడా సరియైన పద్ధతిలో విభజన జరగలేదని మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో 12 వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్,బి ఆర్ ఎస్ నాయకులు గుంటుకు రాజు,నాయకులు పాత రాజు, మహిపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మస్తాన్ వల్లీ,వెంకటేశ్వర్లు,నాగరాజు,రజనీకాంత్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## వార్డుల పునర్విభజనలో ఆర్ అండ్ ఆర్ కాలనీకి అన్యాయం: మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి

**-మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన గజ్వేల్ ఆర్ ఎన్ ఆర్ కాలనీవాసులు...**

**గజ్వేల్ జనవరి 05 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ మల్లన్నసాగర్ ముంపు గ్రామాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్ దామరంచ ప్రతాపరెడ్డి సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలతో కలిసి వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచ్ దామరంచ



ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని మున్సిపల్ లో వార్డుల పునర్విభజనలో భాగంగా మా ఆర్ అండ్ ఆర్ కాలనీ ఓటర్లు వివిధ వార్డుల్లో కలిపారని ఎవరు ఏ వార్డులో ఉన్నారో అయోమయంగా ఉన్నారని ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రత్యేకంగా ఓటర్ల జాబితా తయారుచేసి మాకు ప్రత్యేకంగా వార్డులు కేటాయించాలని ఇప్పుడు 6 వార్డులు కేటాయించడం సంతోషంగా ఉందని కానీ ఆ 6 వార్డులు మా గ్రామాల వారికి చెందే విధంగా చూడాలని అధికారులకు విన్నవించడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో కొలిచెలిమి స్వామి, బాలకిషన్, నర్సింలు, పురుషోత్తం రెడ్డి, జహంగీర్, శ్రీనివాస్, కనక గౌడ్, తిప్పారమ్ కనకయ్య,నాగరాజు,పరుశురాం,ఈ స్వామి, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ లో వార్డులు పెంచాలి ఎన్ సీ : రాజమౌళి



**-మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన తాజా మాజీ మున్సిపల్ పాలక వర్గం సభ్యులు...**

**గజ్వేల్ జనవరి 05 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకు వినతిపత్రం అందజేసిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వార్డుల పునర్విభజనలో భాగంగా మల్లన్న సాగర్ ముంపు ప్రాంతాలను కలుపుకొని వార్డులను 20 వార్డులులో ఓటర్లను పెంచుతూ మార్చడం వల్ల ప్రజలకు పాలనపరమైన ఇబ్బందులు వస్తాయని 20 వార్డులను 30 వార్డులుగా మార్చాలని వినతి పత్రం సమర్పించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైఎస్ చైర్మన్ జాఖియిద్దీన్ తాజా మాజీ కౌన్సిలర్స్, బలమణి, అత్తెల్లి శ్రీనివాస్,రహీం, బొగ్గుల చందు, కురాకుల శ్రీనివాస్, బి ఆర్ ఎస్ నాయకులు మల్లేశం, కూరకుల సాయి తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ వందేళ్ళ పండుగకి తరలి రండి

**- జనవరి 18న ఖమ్మంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి...**

**-సిపిఐ ప్రచార జాతలో సిపిఐ నేతలు...**

**మధిర, జనవరి4( మన వార్త):**భారత గడ్డపై శత వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)అని,ఈ వందేళ్లు సిపిఐ పేదలు,బడుగు, బలహీన వర్గాలు కోసం పోరాటాలు సాగించిందని, రానున్న మరో వందేళ్లు కూడా ఇదే స్ఫూర్తితో ప్రజా క్షేత్రంలో మనగలమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్మల జితేందర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సింగు నరసింహారావు అన్నారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావడంతో ఈనెల 18న ఖమ్మం వేదికగా 5 లక్షల మందితో నిర్వహించే శతవసంతాల ముగింపు భారీ బహిరంగ సభ ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల మూడున సత్తుపల్లిలో ప్రారంభమై ప్రచార జాత సోమవారం మధిరకు చేరుకుంది. ప్రజానాట్యమండలి కళాకారులు జాతకి ముందు భాగాన నిలిచి వందేళ్ళ సిపిఐ పోరాట చరిత్రను



పాటల రూపంలో ప్రజలకు వివరించారు. అనంతరం మధిర పట్టణం,మడుపల్లి, మల్లవరం గ్రామాల్లో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన జరిగిన సభల్లో జమ్మల జితేందర్ రెడ్డి,బెజవాడ రవిబాబు,సింగు నరసరావు మాట్లాడారు. 1925లో కాన్పూరులో ఆవిర్భవించిన సిపిఐ గత నెల డిసెంబర్ 26తో శంత వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. నాటి నుండి నేటి వరకు పేదలు,బడుగు,బలహీన వర్గాలకు అండగా ఎర్రజెండా నిలుస్తోందని, పీడత ప్రజల విముక్తి కోసం పుట్టుకొచ్చిన సిపిఐ వారి పక్షాన నిరంతరం పోరాడుతోందని,లక్షలాది ఎకరాల భూములను పేదలకు వంచిందని తెలిపారు. అంతరాలు లేని సమాజమే సిపిఐ ధ్యేయమని,సంపదన కొందరి చేతుల్లో నిక్షిప్తమై ఉండటం కాదని,ఆ సంపద అందరికీ సమానంగా పంచబడాలనేదే సిపిఐ ఏకైక లక్ష్యమని,సమానత్వం,సమ సమాజ స్థాపనకు ఎంతటి త్యాగాలకైనా సిపిఐ వెనకడుగు వేసేది లేదన్నారు. సిపిఐ శతవసంత ఉత్సవ పండుగకు ప్రపంచ దేశాల నుండి అనేక మంది తరలివస్తున్నట్లు చెప్పారు. శ్రమజీవుల పండుగకు మధిర మండల వ్యాప్తంగా ప్రజలు,సిపిఐ కుటుంబాలు,సానుభూతిపరులు వేలాదిగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా, మండల నాయకులు,కార్యకర్తలు ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా సాయి కుమార్ గౌడ్




**చేగుంట జనవరి 5ని( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా సర్పంచుల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చేగుంట మండలం వడియారం గ్రామ సర్పంచ్ సాయి కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రం లో తెలంగాణ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సాయి కుమార్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, డీసీసీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సాయి కుమార్ గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సర్పంచుల హక్కుల సాధన ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు సర్పంచుల ఫోరమ్ బలంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ప్రవంతి సతీష్, ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రఫీ,చేగుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయి కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని సాయి కుమార్ గౌడ్ తెలిపారు.

# సఫాయి కార్మికులకు దుప్పట్ల పంపిణీ...



**చిన్న శంకరంపేట జనవరి 5 ( మన వార్త ప్రతినిధి )** చందంపేట గ్రామ పంచాయతీ సఫాయి కార్మికులకు వాసవి క్లబ్ నాయకుడు నాగరాజు సోమవారం దుప్పట్లను పంపిణీ చేశారు. పంచాయతీ ఆవరణలో సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. చలి తీవ్రత దృష్ట్యా కార్మికులకు అండగా నిలిచిన వాసవి క్లబ్ సేవలను సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పద్మ, వార్డు సభ్యులు భూపాల్, రామకృష్ణ, స్వామి, గౌతమి, లావణ్య, మౌనిక పాల్గొన్నారు.


## చేగుంట ఆర్వోబ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు



**చేగుంట జనవరి 5 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా చేగుంటలో ఆర్ఓ బ్రిడ్జి నిర్మాణ పనుల కారణంగా ఏర్పడే ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు వడియారం మైనంపల్లి ఫంక్షన్ హాల్ లో అధికారులు ప్రజాప్రతినిధుల తో కలిసి నిర్వహించిన కోఆర్డినేషన్ మీటింగ్ లో సోమవారం ప్రత్యామ్నాయ మార్గాలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వాహనాల రాకపోకల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను ఖరారు చేశారు. ఈ మేరకు ద్విచక్ర వాహనాలు వడియారం గ్రామం నుంచి, ఫోర్ వీలర్లు మరియు బస్సులు నార్సింగి –మిర్జాపల్లి మార్గం నుంచి ప్రయాణించాల్సిందిగా నిర్ణయించారు. అలాగే లారీలు రామాయంపేట–మెదక్ మార్గం ద్వారా వెళ్లాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి చిన్న శంకరంపేట మండలానికి వచ్చే భారీ వాహనాలు నర్సాపూర్–కొడిపల్లి మార్గం మీదుగా రావాలని సూచించారు. ఈ అంశంపై నిర్వహించిన కోఆర్డినేషన్ సమావేశంలో తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర రెడ్డి, డీఎస్పీ నరేందర్ గౌడ్, సిఐ వెంకటరాజా గౌడ్ ఆర్ & బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణు, డి ఈ నాగరాజు, ఏఈ విజయ సారథి, రైల్వే ఏఈ తమీర్, జగదీష్ బాబు, పాల్గొని ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో వడియారం, చేగుంట, పొలంపల్లి, రెడ్డిపల్లి గ్రామాల సర్పంచులు పాల్గొని తమ గ్రామాల పరిధిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, సూచనలను వివరించారు. అదే విధంగా చేగుంట, చిన్న శంకరంపేట మండలాలకు చెందిన కంపెనీల ప్రతినిధులు పాల్గొని అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్ణయాలను అమలు చేస్తామని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు వాహనదారులు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలనే వినియోగించాలని అధికారులు కోరారు. ప్రజల సహకారం ఉంటే నిర్మాణ పనులు వేగంగా పూర్తవుతాయని వారు తెలిపారు.

## శ్రీ వేదాద్రి లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ అభివృద్ధికి

**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 10 లక్షల విరాళం**



**కల్వకుర్తి జనవరి.05.మన వార్త ప్రతినిధి** తలకొండపల్లి పర్యటనలో బాగంగా వెల్జాల్ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయాన్ని సందర్శించినని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి. ఓ. ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొని,స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది,తదనంతరంనిస్వామివారిఆలయఅభివృద్ధికిప్రకటించిన10 లక్షలలో భాగంగా,మొదటివిడతగా 5లక్షలచెక్కునుఆలయకమిటీసభ్యులకుఅధికారికంగాఅందజేయడంజరిగింది,మిగతా 5 లక్షల రూపాయలను బ్రహ్మోత్సవాల సందర్భంగా అందిస్తామని తెలిపారు,ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూఆలయాల అభివృద్ధికి తనసహకారంఎల్లప్పుడూఉంటుందని,ఆలయాలఅభివృద్ధిచేయడంమన అందరిబాధ్యతఅనిఅన్నారు,ఆలయాల అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక పెరిగి ప్రజల్లో భక్తి భావం పెరిగి,శాంతి సమతుల్యతవెల్లువిరుస్తాయనిపేర్కొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూఇంత పెద్ద మొత్తంలో ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి శ్రీ నృసింహ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూఉంటాయని,భవిష్యత్ లోఉన్నతశిఖరాలనుచేరుకోవాలనికోరుకుంటున్నామనితెలియజేశారు.ఈకార్యక్రమంలోఅయ్యగారు శ్రీనివాస మూర్తి, మాజీ ఉప సర్పంచ్ అజీజ్,స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి,అంబాజీ, నరసింహ,అంజయ్య గౌడ్, మల్లేష్, రాజు,రవిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కాట్రియాల సర్పంచ్ స్రవంతి

**రామాయంపేట జనవరి 5 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం



కాట్రియాల గ్రామ సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన స్రవంతి రాజేందర్ గుప్త ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. మెదక్ లో నిర్వహించిన జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుని ప్రమాణ స్వీకారానికి సోమవారం గ్రామం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలతో తరలి వెళ్ళిన సర్పంచ్ దంపతులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన సర్పంచ్ స్రవంతి రాజేందర్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండారి మహేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు గడిల నగేష్, కంలియా నాయక్, కాట్రియాల సిద్ధ రాములు, ఎల్లం, రాగిశెట్టి సంజు, విట్టల్, విట్టల్ రెడ్డి, కొప్పుల భూషణం, మద్ది షాములు, బైగరి నాగరాజు, హంసరాజు, మద్దూరి శంకర్, మైలారం రమేష్, గౌరీ రాజు, మద్ది శ్యాములు, కమ్మరి రవి, అలీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**-మొత్తం 129 దరఖాస్తుల రాక...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త జనవరి - 05** ప్రజావాణితో సమస్యల పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత



కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 129 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు పంపారు.నినిరెవెన్యూ శాఖకు 54, జిల్లా పంచాయతీ అధికారి 18, గృహ నిర్మాణ శాఖకు 11, జిల్లా విద్యాధికారికి 9, ఉపాధి కల్పన అధికారికి 6, డీఆర్డీఓ 5, జిల్లా సంక్షేమ శాఖ 4, ఎండీ సెస్, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు మూడు చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, నీటి పారుదల శాఖ 2, మత్స్య శాఖ, భూగర్భ జలాల శాఖ, పరిశ్రమల శాఖ, ఎస్పీ ఆఫీసు, జిల్లా వైద్యాధికారి, మైనార్టీ సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖ, జిల్లా రిజిస్ట్రార్, శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఓ వేములవాడకు ఒకటి చొప్పున వచ్చాయి.నినివైద్య భవనాలకు స్థలాలు గుర్తించాలినినిజిల్లాలోని ఆయా మండలాల్లో నూతన వైద్య భవనాల నిర్మాణాలకు స్థలాలు గుర్తించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పశు వైద్యశాలల్లో అవసరమైన మరుగుదొడ్ల నిర్మాణాలు మొదలు పెట్టి నెల రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో గీజర్స్, ఇతర పరికరాలపై ఆరా తీశారు. నినిఇంచార్జి కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలునినిజిల్లాలోని ఎస్సీ వెల్ఫేర్ విద్యా సంస్థల విద్యార్థులు చేతి రాతతో తీర్చిదిద్దిన నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆయా శాఖల జిల్లా అధికారులకు అందజేశారు.నినిప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అంజన్న ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మిత్రునికి ఆర్థిక సహాయం



**కమలాపూర్ జనవరి 05 మన వార్త ప్రతినిధి** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో పారిశుద్ధ కార్మికునిగా పనిచేసిన కుమ్మరి శ్రీకాంత్ ఇటీవల అకాల మరణం చెందడం జరిగింది. తన కుటుంబానికి మనోధైర్యాన్నిస్తూ శ్రీకాంత్ పిల్లల భవిష్యత్తు కోసమని శ్రీ అంజన్న ఆటో యూనియన్ లో ఇంతకుముందు ఆటో డ్రైవర్ గా పనిచేసిన దుర్గను శ్రీకాంత్ కుటుంబానికి ఒక క్వింటాల్ బియ్యం 15 వేల రూపాయలు నగదు రూపంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ కుటుంబ సభ్యులు శ్రీ అంజన్న ఆటో యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

## ప్రణాళిక ప్రకారం సాగునీటిని విడుదల చేయాలి



**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**-నీటి పారుదల, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త జనవరి - 05** జిల్లాలోని ఆయా సాగు నీటి ప్రాజెక్టుల నుంచి రబీ సీజన్లో పంటల సాగు కోసం ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సాగు నీటి ప్రాజెక్టుల, నీటి మట్టాలు తదితర అంశాలపై నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఎగువ మానేరు, మిడ్ మానేరు ప్రాజెక్టులు, మల్కపేట, అన్నపూర్ణ రిజర్వాయర్ లలో ప్రస్తుత నీటి మట్టం వివరాలపై ఆరా తీశారు. మల్కపేట రిజర్వాయర్, ఎగువ మానేరులో 1.8 టీ ఎంసీలు, అన్నపూర్ణ రిజర్వాయర్ లో 3.30 టీఎం సీలు, మిడ్ మానేరు ప్రాజెక్ట్ లో 26.65 టీఎంసీల నీరు నిలువ ఉందని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి నీటి పారుదల శాఖ అధికారులు తీసుకువెళ్ళారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో రబీలో పంటల సాగుకు అనుగుణంగా ప్రాజెక్టులు, రిజర్వాయర్ల నుంచి నీటిని పక్కా ప్రణాళిక ప్రకారం విడుదల చేయాలని సూచించారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, నీటి పారుదల శాఖ అధికారులు కిశోర్ కుమార్, జగన్, సంత్ ప్రకాశ్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాసి చిన్న పుట్టినరోజు వేడుకలు



**హనుమకొండ జనవరి 5 మన వార్త ప్రతినిధి** కాంగ్రెస్ సీనియర్ యూత్ యకులు గోదాసి చిన్న పుట్టినరోజు సందర్భంగా 16 వ డివిజన్, గరీబ్ నగర్ లో మెగా హెల్త్ క్యాంప్ గోదాసి చిన్న మిత్ర మండలి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడం జరిగింది. మెగా హెల్త్ క్యాంపులో లక్ష్మీ గణపతి ఐ కేర్ హాస్పిటల్ ,శ్రీ సుస్మిత డెంటల్ క్లినిక్, అంబేద్కర్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ ల ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్య పరిస్థితి పై వైద్యులు టెస్టులు చేయడం జరిగినది ఇట్టి మెగా హెల్త్ క్యాంపులో దాదాపు గా 400 మంది ప్రజలు పాల్గొనడం జరిగింది.ఇందులో దాదాపు 100 మందికి కంటికి సంబంధించిన సమస్యలు ఉన్నట్టు గుర్తించిన డాక్టర్లు హైదరాబాద్ కి తీసుకెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్ చికిత్స చేస్తాము అని తెలియజేసారు. 50 మంది కి దంతల సమస్య ఉంటే అక్కడికక్కడే సంబంధిత మెడిసిన్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జనరల్ ఓపి ద్వారా వచ్చిన ప్రతి ఒక్కరికి టెస్టులు చేసి ఫ్రీగా మందులు ఇవ్వడం జరిగినది. ఇంతటి సేవా చేసినందుకు పుట్టినరోజు న గోదాసి చిన్న కు ప్రజలు, డాక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు. గోదాసి మిత్రమాండాలి, తన అభిమానులు అందరూ గజమాలతో సత్కరించి అంబేద్కర్ మేమెంటో తో గౌరవించడం జరిగినది. అదేవిధంగా జాన్ పాక, ధర్మారం గ్రామ లలో కేక్ కట్ చేసి , పండ్లు పంపిణీ చేయడం జరిగినది , ఇట్టి కార్యక్రమంలో గరీబ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరపూ సారన్న , ఇందిరమ్మ సమితి సభ్యులు చెక్క రమేష్, గోదాసి వీరేశం , నిశివరాత్రి సురేష్ , శివరాత్రి శేఖర్, సంజు, జీకే రాజ్ కుమార్, వద్లూరి సాయి, ధర్మారం గ్రామ అధ్యక్షుడు జన్ను రాజు , నూర్జహాన్, శివ పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 05 (మన వార్త ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ కు చెందిన కోమాకుల పోచమ్మ తనకు లక్షెట్టిపేట మండలం ఉత్కూర్ చౌరస్తా శివారులో గల భూమిని కొందరు అక్రమంగా తీసుకున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తిప్పని అనిత తాను రిజిస్ట్రేషన్ దస్తావేజు ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట రెవెన్యూ రికార్డులలో జమాబంది చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన నాయిని లక్ష్మి గ్రామపంచాయతీ రోడ్డు నుండి తన ఇంటికి రాకపోకలు సాగించేందుకు గల త్రోవను ఉద్దేశం పూర్వకంగా మూసివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోనిహౌవార్డు నెంబర్ 32కు చెందిన బాల కవిత తాను ఇందిరమ్మ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తుందని, తనకు ఉద్యోగం లేదని, వివరాలను సవరించి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని పాత గర్మిళ్ళ ప్రాంతానికి చెందిన అందె లక్ష్మి తనకు భూమి ఉందని ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇంటి పథకం వర్తింపజేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం ఎన్టిఆర్ నగర్ కు చెందిన చింతల లక్ష్మి తన భర్త చనిపోయారని, ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ప్రమాదంలో తన కుమారుడు సైతం మృతి చెందినందున, తనకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హైటెక్ సిటీ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంచిర్యాల పట్టణంలోని 29వ వార్డు లో విద్యుత్ దీపాలు, ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మత్తులు, గ్రీన్ మ్యాట్ ఏర్పాటు, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

**-వివిధ ప్రాంతాల ప్రజల నుండి 36 అర్జీల స్వీకరణ...**
**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 5** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.నిసోమవారం రోజు



కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 36 అర్జీలను , జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు.నిఅందులో రెవిన్యూ శాఖ 15 , జిల్లా పంచాయతీ 8 , గ్రామీణాభివృద్ధి శాఖ 7 , ఇరిగేషన్ , జిల్లా పరిషత్ , మున్సిపాలిటీ , విద్య ఆర్.టి.సి , ఫైర్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తు లను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ , గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగి రెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి , హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా మహేందర్ సింగ్...



**నార్సింగి జనవరి 5( మన వార్త ప్రతినిధి)** నార్సింగ్ మండలం శంకాపూర్ తండా సర్పంచ్ నేనావత్ మహేందర్ సింగ్ జిల్లా సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా మెదక్ పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్లో నిర్వహించిన జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి ఆయన హాజరయ్యారు, మహేందర్ సింగ్ కు డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావులు జిల్లా సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడిగా నియామక పత్రం అందజేసి శాలువా మెమెంటోల తో ఘనంగా సన్మానించారు, జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడిగా సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడంతో పార్టీ అభివృద్ధి, గ్రామ అభివృద్ధి, సర్పంచ్ల సమస్యల పరిష్కారం లో బాధ్యత మరింత పెరిగిందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మనోహరాబాద్ మహిపాల్ రెడ్డి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం : లింగాల కమల్ రాజు

**-బి ఆర్ ఎస్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం...**

**మధిర జనవరి5( మన వార్త ):** మధిర బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయములో మధిర శివాలయం మాజీ అధ్యక్షులు వంకాయలపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశములో ఖమ్మం జిల్లా పరిషత్




మాజీ చైర్మన్ మధిర బి ఆర్ ఎస్ ఇంచార్జి లింగాల కమల్ రాజు ముఖ్య అతిధిగా పాల్గొనినారుని ఈ సన్నాహక సమావేశమునకు హాజరైన మాజీ కౌన్సిలర్లు పార్టీ పదవులలో ఉన్నటువంటి ముఖ్య నాయకులు ఆయా వార్డుల బాధ్యులు కార్యకర్తలను ఉద్దేశించి గత రెండు పర్యాయాలు మధిర మున్సిపాలిటీలో నాలుగు పార్టీలు ఒకటైనను అటుపక్క ఎమ్మెల్యే ఉన్నాను,మధిర మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ జెండాను అత్యధిక మెజార్టీతో అత్యధిక వార్డులు గెలుచుకొని కైవసం చేసుకున్నామని, ఇప్పుడు డిప్యూటీ సీఎం గా ప్రమోషన్ పొందినటువంటి భట్టి విక్రమార్క తన అసంబద్ధ విధానాలతో మధిర అభివృద్ధిని కాలరాస్తున్నాడని,గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధిని చేయలేదని సెంట్రల్ డ్రైనేజీ పేరుతో ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నాడని దుయ్యబట్టారు.నికాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికల్లో ప్రజల తీర్పు చూసి ఎంపిటిసి, జడ్పిటిసి,ఎన్నికల పెట్టడానికి భయపడి మున్సిపాలిటీ ఎన్నికలు పెడుతున్నారని ప్రతి కార్యకర్త ప్రతి వార్డు బాధ్యుడు, ఏ రిజర్వేషన్ వచ్చినా వార్డులను గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని, మధిర మున్సిపాలిటీ పై మరల హ్యాట్రిక్ కొట్టబోతున్నామని శ్రేణులు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచినారు.నిని ఈ సన్నాహక సమావేశంలో మధిర పట్టణ మండల ముఖ్య నాయకులు మాజీ కౌన్సిలర్లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ లో లూయీస్ బ్రెయిలీ 217వ జన్మదిన వేడుకలు...

**-ఆయన లిపి ఎంతో మంది అంధుల జీవితాలలో వెలుగులు నింపాయి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 5** లూయిస్ బ్రెయిలీ 217 వ జన్మదినంను పురస్కరించు కొని జిల్లా



కలెక్టర్ ఆధ్వర్యంలో మినీ సమావేశం మందిరంలో కె. నర్సింహా రావు , జిల్లా సంక్షేమ అధికారి , మహిళా శిశు వికలాంగుల , వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధ్యక్షతన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంధులందరితో కలసి లూయిస్ బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాలలు వేసి , కేకును కట్ చేసి , ఆయన కని పెట్టినటువంటి లిపి ఎంతో మంది అంధుల జీవితాలలో వెలుగులు నింపి వారు అన్నీ రంగాలలో ముందడుగు వేయడానికి తోడ్పడిందని తెలియజేశారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ బ్రెయిలీ కనిపెట్టిన 6 చుక్కల లిపి గురించి , ఆయన జీవిత విశేషాల గురించి సభా సదులకు తెలియజేశారు. కార్యక్రమంలో ధరణి కోట నర్సింహులు (అంధుడు) , లూయిస్ బ్రెయిలీ గురించి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధుల జీవితాలకు ఆశాజ్యోతి అని ఆయన కనుగొన్న లిపి వలన అంధులమందరం చదువుకొని వివిధ రంగాలలో ఉద్యోగాలు పొందగలుగుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ, అసోసియేషన్ మెంబర్లు , కార్యాలయ సిబ్బంది, దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 8 మందికి ఒకరోజు జైలు శిక్ష

**-మద్యం సేవించి వాహనాలు నడిపిన 04 మందికి, 40,000/- రూపాయల జరిమానా...**
**-మద్యం సేవించి వాహనాలు నడపవద్దు, నడిపి కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దు....**
**-గజ్వేల్ సీఐ రవికుమార్....**

**గజ్వేల్ జనవరి 05 మన వార్త ప్రతినిధి** సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 12 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి (04) మందికి 40,000/- రూపాయల జరిమానా ...(08) మందికి ఒక రోజు జైలు శిక్షనివిధించారుని ఈ సందర్భంగా గజ్వేల్ సిఐ రవికుమార్ మాట్లాడుతూనిరోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.నిరోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.రవికుమార్ని గజ్వేల్ ఇన్స్పెక్టర్.

## కాంగ్రెస్ పార్టీ యువనేత కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు






**శేరిలింగంపల్లి జనవరి 05, (మన వార్త)** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ వేముకుంట గౌతమి నగర్, శ్రీ శ్రీ శ్రీ మహాశక్తిహా లలితహా పోచమ్మ మందిర ప్రాంగణంలో నికాంగ్రెస్ పార్టీ యువనేత కట్ల చంద్రశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలోహా సంక్రాంతి వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు, నిర్వహించరు, ఈ ముగ్గుల పోటీలోహా స్థానిక మహిళలే కాకుండా ఇతర కాలనీలకు చెందిన మహిళలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.నిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వాకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగు ప్రజల జీవన విధానానికి, వ్యవసాయ సంస్కృతికి, ఆధ్యాత్మిక భావనలకు ప్రతీకగా నిలిచే అతిపెద్ద పండుగ సంక్రాంతి. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు.ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి, కష్టానికి ఫలితం దక్కిన ఆనందానికి, కుటుంబ బంధాల బలానికి ప్రతిరూపం. తరతరాలుగా కొనసాగుతున్న ఈ మహా పండుగ నేటికీ అదే ఉత్సాహంతో, అదే సంప్రదాయ ఘనతతో జరుపుకుంటుండటం విశేషం.నిసంక్రాంతి అంటే రైతు చిరునవ్వు. పొలాల్లో పండిన పంట చేతికి రావడంతో భూమాతకు, సూర్యదేవునికి కృతజ్ఞతలు తెలుపుకునే సమయం. అందుకే ఈ పండుగను కృతజ్ఞతా పండుగగా కూడా భావిస్తారు. భోగి, మకర సంక్రాంతి, కనుమగా మూడు రోజుల పాటు జరుపుకునే ఈ సంబరాలు గ్రామీణ జీవనాన్ని మరింత ఉత్సాహంగా మారుస్తాయి. అలాగే నిభోగి, పాతదాన్ని వీడి కొత్తదానికి స్వాగతంనిసంక్రాంతి సంబరాలకు ఆరంభం భోగి పండుగతోనే. పాతదాన్ని విడిచి కొత్త ఆశలతో ముందుకు సాగాలనే సందేశాన్ని భోగి మంటలు తెలియజేస్తాయి. ఇంటి ముందు భోగి మంటలు వేయడం ద్వారా దుష్టశక్తులు దూరమవుతాయని, శుభశక్తులు ప్రవేశిస్తాయని సనాతన ప్రజల నమ్మకం.నిఈ రోజున ఇళ్లను శుభ్రపరచడం, కొత్త వస్తువులను కొనుగోలు చేయడం, పిల్లలకు భోగి పళ్ళు పోయడం వంటి సంప్రదాయాలు కుటుంబ వాతావరణాన్ని మరింత ఆనందంగా మారుస్తాయి.నిమకర సంక్రాంతి, ఉత్తరాయణ పుణ్యకాల ఆరంభంనిమకర సంక్రాంతి రోజున సూర్యుడు మకర రాశిలో ప్రవేశిస్తాడు. ఈ రోజుతో ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుందని శాస్త్రాలు చెబుతాయి. సూర్యుడు సమస్త జీవరాశికి ప్రాణాధారం కావడంతో ఆయనను ప్రత్యక్ష దేవుడిగా ఆరాధించడం మన భారతీయ సనాతన సంప్రదాయం. ఈ సందర్భంగా తెల్లవారుజామునే స్నానాదులు చేసి సూర్యదేవునికి అర్ఘ్యప్రదానం చేస్తారు. నూతన ధాన్యాలు, నువ్వులు, బెల్లం, చెరకు, పాయసం వంటి నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజల ద్వారా ఆరోగ్యం, ఆయుష్షు, సమృద్ధి లభిస్తాయని భక్తుల విశ్వాసం.నిమకర సంక్రాంతి మనకు క్రమశిక్షణ, ధర్మం, ప్రకృతితో సమన్వయంగా జీవించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది,నిరంగురంగుల ముగ్గులు.నిమహిళల కళాత్మక ప్రతిభకు వేదిక,నిసంక్రాంతి పండుగ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది రంగురంగుల ముగ్గులే. తెల్లవారుజామున ఇళ్ల ముందు మహిళలు వేసే ముగ్గులు శుభ సూచకాలు మాత్రమే కాకుండా, సంప్రదాయ కళలకు నిలువెత్తు నిదర్శనం. పంటలు, సూర్యుడు, దేవతలు, ప్రకృతి, గ్రామీణ జీవన దృశ్యాలతో అలంకరించిన ముగ్గులు పల్లె సంస్కృతిని ప్రతిబింబిస్తాయి.నిసంక్రాంతి సందర్భంగా నిర్వహించే ముగ్గుల పోటీలు మహిళల సృజనాత్మకతను వెలికి తీస్తూ, సామాజిక ఐక్యతను పెంపొందిస్తున్నాయి. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ ఈ పోటీలను ఆసక్తిగా తిలకిస్తారు. సంప్రదాయాన్ని కొత్త తరానికి చేరవేసే వేదికగా ఇవి నిలుస్తున్నాయి. కనుమ రైతు జీవనానికి అంకితంనిసంక్రాంతి పండుగలో చివరి రోజు కనుమ. ఇది పూర్తిగా రైతు జీవితానికి అంకితం. పశువులను అలంకరించి పూజలు చేయడం, వ్యవసాయ పనిముట్లను శుభ్రపరచి గౌరవించడం ఈ రోజు ప్రత్యేకత.నివ్యవసాయం, పశుసంపద మధ్య ఉన్న అనుబంధాన్ని కనుమ పండుగ గుర్తు చేస్తుంది. ఈ రోజు గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంటుంది..నిసంస్కృతి, సంప్రదాయం, సమరసత. సంక్రాంతి సందేశం..నిసంక్రాంతి పండుగ మనకు కేవలం ఆనందాన్ని మాత్రమే కాదు, జీవన విలువలను కూడా నేర్పుతుంది. కుటుంబ సభ్యులంతా కలిసి గడపడం, పెద్దలకు గౌరవం ఇవ్వడం, ప్రకృతిని కాపాడుకోవడం వంటి విలువలను ఈ పండుగ గుర్తు చేస్తుంది.నిఆధునికత ఎంత పెరిగినా, సంక్రాంతి లాంటి పండుగలు మన మూలాలను గుర్తు చేస్తూ సమాజాన్ని ఏకం చేస్తున్నాయి.నితరతరాలుగా కొనసాగుతున్న ఈ మహా పండుగ తెలుగు సంస్కృతికి చిరస్థాయిగా నిలుస్తూ, రాబోయే తరాలకు కూడా అదే విలువలను అందిస్తోంది.నిఅంటూ, కట్ల చంద్రశేఖర్ రెడ్డి. సంక్రాంతి పండుగ గురించి క్షుణ్ణంగా విస్తృతంగా వివరించారు.. నిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ ధర్మకర్త గుర్రపు రవీందర్ రావు మాజీ కౌన్సిలర్. గుర్రపు విజయలక్ష్మి.నిగుర్రపు శ్రీకాంత్. కాలనీ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు.ని శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు హయాజ్ అహ్మద్ ఖాన్. సౌందర్య రాజన్. హరి కిషన్, నిమహిళా కాంగ్రెస్ నాయకులునివివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు, యువతులు, స్థానిక నాయకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొని ముగ్గుల పోటీలను వీక్షించారు. విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ ముగ్గుల పోటీలు సంక్రాంతి పండుగ ఉత్సాహాన్ని ప్రజల్లో మరింత పెంచి, ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని సృష్టించాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు..

## కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్ అందజేత

**-రూ.2,50,000 విలువైనది అందించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**



**రాజన్న సిరిసిల్ల, మన వార్త జనవరి – 05** ప్రభుత్వం ద్వారా మంజూరైన కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన జక్కుల ప్రియాంక కులాంతర వివాహం చేసుకొని ప్రభుత్వ ప్రోత్సాహక కోసం ఎస్సీ సంక్షేమ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సంక్షేమ శాఖ నుంచి మంజూరు అయిన రూ. 2,50,000 విలువైన ఫిక్స్డ్ బాండ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జక్కుల ప్రియాంకకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. జిల్లాలో ఇప్పటిదాకా 180 దరఖాస్తులు రాగా, 57 మందికి రూ.1 కోటి 42 లక్షల 60 వేలు పంపిణీ చేశామని, మరో 11 మందికి త్వరలోనే ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్లను పంపిణీ చేస్తామని, మిగతా వారికి ఎస్సీ కమిషనర్ నుంచి మంజూరు అయిన తర్వాత ఇస్తామని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత : శ్రీనివాస్ చారి




**గజ్వేల్ జనవరి 05 మన వార్త ప్రతినిధి** పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ చారి అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామంలో గజ్వేల్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు జాతీయ సేవా పథకం ( ఎన్ ఎస్ ఎస్) లో భాగంగా గ్రామంలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ చారి మాట్లాడుతూ, గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అని గ్రామాల ప్రజలు, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆయన సూచించారు, గ్రామాలలో పరిశుభ్రత,పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని వివరిస్తూ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు

## కొండపాక మండలం మర్పడగ గ్రామంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి పలు పర్యటన



**సిద్దిపేట జిల్లా, జనవరి 5, ( మన వార్త ప్రతినిధి)** కొండపాక మండలం మర్పడగ గ్రామంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి పలు పర్యటనలు 1.నిగ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న బోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెను ప్రకారం కిచిడీ, కూర, గుడ్డు వండినట్లు సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. వంట గది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. భోజనం చేస్తున్న విద్యార్థులతో ఆహారం బాగుందా రుచిగా వండుతున్నారా అని ఆప్యాయంగా పలకరించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు క్రమశిక్షణ తో చదువు నేర్పించాలని ప్రిన్సిపల్ ఉపాధ్యాయులను ఆదేశించారు. అసంపూర్తిగా ప్రహరీ గోడ, టాయిలెట్స్ నిర్మాణం ఉన్నాయని ప్రిన్సిపల్ కలెక్టర్ దృష్టికి తేగా సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ టాయిలెట్స్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. 2.గ్రామంలోని పల్లెదవాఖనా ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. దవాఖాన మొత్తం కలియ తిరిగారు. లోపల చెత్త చెదారం లేకుండా శుభ్రం చేయించాలని పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. రిజిస్టర్ లు తనికి చేశారు. గ్రామంలోని ప్రెగ్నెన్సీ మహిళల టిబి, షుగర్ పేషంట్ లను తరుచు మానిటర్ చెయ్యాలని తెలిపారు. 3.నిగ్రామంలో శానిటేషన్ డ్రైవ్ ను పరిశీలించారు. మోరీలలో చెత్త చెదారం ఉండి నీటి నిల్వలు చూసి అసహనం వ్యక్తం చేశారు. నీటి నిల్వలలో దోమలు రావడం వలన అంటువ్యాధులకు కేంద్రంగా ఉంటాయని వారం లోపూ గ్రామం మొత్తం శానిటేషన్ డ్రైవ్ పూర్తి చెయ్యాలని పంచాయతీ కార్యదర్శి ను ఆదేశించారు.

## మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ



**కల్వకుర్తి.జనవరి 5.మన వార్త ప్రతినిధి** తలకొండపల్లి మండలం చీపునుంతలగ్రామపంచాయతీలోనిమూడవ వార్డులో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ గుమ్మడి రాజు తో కలసి భూమి పూజ చేయడం జరిగింది.మాజీ సర్పంచ్ శ్రీ బండి రఘుపతి సహకారంతో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయడం జరుగుతుంది. గ్రామ అభివృద్ధికి దాతల సహాయ, సహకారాలు ఉండాలని సర్పంచ్ లక్ష్మమ్మ కోరారు. నిఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్,అల్వాల్ రెడ్డి, చినుకుంట్ల రాజు ,మేడముని రాజు, శారద, అంజమ్మ, మరియు సెక్రటరీ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, గ్రామనాయకులువెంకట్రాజిరెడ్డి రామచంద్ర రెడ్డి. చెన్నకేశవులు ,నరసింహ, స్వామి, యాదమ్మ,శివ.సాయినాథ్,అలివేల ,చెన్నయ్య.తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలి

**-జిల్లా కలెక్టర్ కె. హైమావతి....**

**సిద్దిపేట జిల్లా,జనవరి 5,( మన వార్త ప్రతినిధి )** ప్రజావాణి దరఖాస్తులను వేగంగా



పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై ఆర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ఆర్జీలను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన చర్య తీసుకుంటే ప్రజలు ఎంతో సంతోషించి సంబంధిత అధికారుల సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ప్రతి ఒక్క అధికారి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 126 అర్జీలు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ఫుల్ దరఖాస్తులు నిల్...




**చిన్న శంకరంపేట జనవరి 5 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజావాణి కార్యక్రమం కోసం ప్రజలు జిల్లా కేంద్రానికి రావలసిన అవసరం లేదని జిల్లాలోని అన్ని మండలాల్లో పకడ్బందీగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు, దీంతో ప్రతి సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు, నేడు చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు పూర్తిస్థాయిలో హాజరైన ఎలాంటి దరఖాస్తులు మాత్రం రాలేవు, ఈ సందర్భంగా ఎంపీడీవో దామోదర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి మండలాల నుండి వెళ్ళొద్దని మండల పరిధిలోని గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే మండల కేంద్రంలో నిర్వహించే ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని మండలంలోని అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని మండల పరిధిలో సమస్యలు త్వరితగతంగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు, మండల కేంద్రంలో పరిష్కారం కాని సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి పరిష్కరించబడతాయని పేర్కొన్నారు, ప్రజల సమస్యల పరిష్కార సౌలభ్యం కోసం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లవలసిన అవసరం లేదని ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఏమైనా సమస్యలు ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ ముసాయిదా జాబితా పై పలు పార్టీల నాయకులతో సమావేశం..



**జమ్మికుంట,జనవరి 05( మన వార్త ప్రతినిధి):**రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ జాబితాలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై పలు పార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి వార్డులో ఓటర్ జాబితాను ఇచ్చిన ఫిర్యాదుల మేరకు పునః పరిశీలిస్తున్నామని చెప్పారు. పార్టీల నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన ఓటర్ జాబితాలోని సమస్యలను ఆయన విశదీకరించి,చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వాణి లతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన




**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 05 (మన వార్త ప్రతినిధి):** వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి ప్రాంతంలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు మండల తహశీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో దారుణ హత్య కేసు ఛేదన

# నిందితుల అరెస్ట్....

- అక్రమ సంబంధాల అనుమానమే హత్యకు కారణం...
- సీసీటీవీ సాంకేతిక నిఘాతో కేసు ఛేదించిన పోలీసులు...



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 5 మన వార్త :** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటు చేసుకున్న సంచలన హత్య కేసును పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. ఈ కేసులో ఐదుగురు నిందితులు మరియు చట్టంతో సంఘర్షణలో ఉన్న ఒక బాల నేరస్తుడిని (సీసీఎల్) అరెస్ట్ చేసినట్లు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో వెల్లడించింది. ఈ ఘటనలో తిలక్ రాజ్ మధురై (24) అనే యువకుడు దారుణంగా హత్యకు గురికాగా, మరో వ్యక్తి పలపోగు మితేష్ యాదవ్ (30) తీవ్రంగా గాయపడ్డాడు. వ్యక్తిగత విభేదాలు, అక్రమ సంబంధాలపై ఏర్పడిన అనుమానాలే ఈ హత్యకు ప్రధాన కారణమని పోలీసుల దర్యాప్తులో తేలింది. నిందితుల వివరాలు ఈ కేసులో అరెస్టైన నిందితుల వివరాలను పోలీసులు వెల్లడించారు. సాయిత్ లక్ష్మణ్ యాదవ్ నాను (34) డ్రైవర్, అల్వాల్ సాయిత్ సోను యాదవ్ (36) ప్రైవేట్ ఉద్యోగి, అల్వాల్ ఆకుల రాము (33) వాటర్ ప్లాంట్ ఉద్యోగి, అల్వాల్ దూల ఆన్జనేయులు అంజి (19) డెకరేషన్ పని, అల్వాల్ గడ్డం బాబు భాను (29) స్విగ్గీ డెలివరీ బాయ్, అల్వాల్. ఇవే కాకుండా ఒక బాల నేరస్తుడిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతుడు, గాయపడిన వ్యక్తి వివరాలు ఈ ఘటనలో మృతుడైన తిలక్ రాజ్ మధురై, తండ్రి అనిల్ కుమార్, ఆనంద్ రావు నగర్, అల్వాల్‌కు చెందినవాడు. నిగాయపడిన వ్యక్తి పలపోగు మితేష్ యాదవ్, తండ్రి మరణించిన అంజనేయులు. హత్యకు దారితీసిన నేపథ్యం పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, ప్రధాన నిందితుడు లక్ష్మణ్ యాదవ్‌కు మితేష్ యాదవ్ మరియు అతని బావ తిలక్ రాజ్‌పై తీవ్ర కక్ష ఏర్పడింది. తన అక్రమ సంబంధం విషయాన్ని వారు తన భార్యకు చెప్పారని, తనపై చెడ్డ ప్రచారం చేస్తున్నారని లక్ష్మణ్ యాదవ్ అనుమానించాడు. ఈ నేపథ్యంలో తన సోదరుడు సోను యాదవ్, స్నేహితులతో కలిసి హత్యకు కుట్ర పన్నినట్లు పోలీసులు తెలిపారు. ఘటన జరిగిన తీరు జనవరి 3న రాత్రి మితేష్ యాదవ్‌ను మద్యం తాగేందుకు పిలిచి దాడి చేసిన నిందితులు, అనంతరం తిలక్ రాజ్‌ను అపహరించి అల్వాల్ జిహెచ్ఎంసీ కార్యాలయం సమీపంలోని నిర్మాణంలో ఉన్న భవనానికి తీసుకెళ్లారు. అక్కడ కర్రలు, కత్తితో విచక్షణారహితంగా దాడి చేయడంతో తిలక్ రాజ్‌కు తీవ్ర తల గాయాలు అయ్యాయి. చికిత్స పొందుతూ అతడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల దర్యాప్తు ఘటన జరిగిన వెంటనే కేసు నమోదు చేసిన అల్వాల్ పోలీసులు, సీసీటీవీ ఫుటేజ్, స్థానిక సమాచారం, సాంకేతిక నిఘా ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. కేసును అత్యంత వేగంగా ఛేదించినందుకు దర్యాప్తు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే నేరాలపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు.

## అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, సంక్షేమ హాస్టల్లో సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు చేపట్టాలి



**-జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 5,( మన వార్త ప్రతినిధి )** అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, సంక్షేమ హాస్టల్లో సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి ముందు ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సీసీ కెమెరాలు కచ్చితంగా పని చేసే స్థితిలో ఉండాలని అన్నారు. ఇప్పటి వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయని విద్యా సంస్థలలో వెంటనే ఏర్పాటు చేయాలని, ఇప్పటికే సీసీ కెమెరాలు ఉండి పనిచేయని వాటికి వెంటనే రిపేర్లు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారిని మరియు వివిధ గురుకులాల జిల్లా కోఆర్డినేటర్లను ఆదేశించారు. సత్యసాయి సేవా ట్రస్ట్ వారి సహకారంతో జిల్లాలోని అన్ని విద్యాసంస్థలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని వైద్య, ఆరోగ్య మరియు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు ఆగేల చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా కాలేజీలు, స్కూల్ ల టైములకు ఆర్టీసీ బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని టిజిఎస్ ఆర్టిసి సిద్దిపేట డిపో మేనేజర్ ను ఆదేశించారు. నిఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో తదితరులు పాల్గొన్నారు.

## 2026 ఇంటర్మీడియట్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి...



**-కళశాల ప్రధానోపాధ్యాయులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 5** ఇంటర్మీడియట్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కళాశాల ప్రిన్సిపల్స్ కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. నిసోమవారం రోజు మినీ మీటింగ్ హాల్లో జిల్లా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తునందున అదే దిశగా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యా బోధన చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాలలో కనీస సౌకర్యాలు లైటింగ్ , బెంచీలు , ఫ్యాన్లు , మంచినీటి తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రాక్టికల్ పరీక్షల కోసం ల్యాబ్ మెటీరియల్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాస్ లు ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థి పాస్ అయ్యేలా చూడాలన్నారు. పిల్లలకు అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలన్నారు. గత సంవత్సరం కంటే ఈసారి ఎక్కువ మంది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా కళాశాల ప్రిన్సిపల్స్ కృషి చేయాలని అన్నారు. కళాశాలలో ఏమైనా సమస్యలు , మరమ్మత్తులు ఉంటే 20 రోజుల్లో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని రమణి , కళాశాల ప్రిన్సిపల్ లు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారి వి.లక్ష్మణ్ సోమవారం స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో సమావేశం



**సిద్దిపేట జిల్లా,జనవరి 5, (మన వార్త ప్రతినిధి )** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగానిసిద్దిపేట ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ సంఘాల ప్రతినిధులతో సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారి వి.లక్ష్మణ్ సోమవారం స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నిఈ సందర్భంగా మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యానికి పలు రహదారి భద్రత సూచనలు చేయడం జరిగింది.అందులో భాగంగా ప్రతి పాఠశాల బస్సులో నిఫస్ట్-ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ తప్పనిసరిగా కలిగి ఉండాలని కిటికీలకు అడ్డంగా గ్రిల్స్,అత్యవసర ద్వారం ఉండాలని ,ప్రతి బస్సులో తప్పనిసరిగా అటెండర్ అవసరం ,అని డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపుతున్నారా లేదా అతివేగం తో నడుపుతున్నారా అన్న విషయాన్ని పిల్లల నుండి ప్రతి రోజు సమాచారం సేకరించి డ్రైవర్స్ కి తగు సూచనలను చేయాలని పేర్కొన్నారు. పిల్లల భద్రతకు సంబంధించి ప్రతి యాజమాన్యం అన్ని రహదారి భద్రతా ప్రమాణాలను ,నినిబంధనలను పాటించడం ద్వారా విద్యార్థుల భద్రతను పెంచవచ్చు ప్రమాదాలను నివారించవచ్చు. నిఅని సూచించారు.నిప్రభుత్వ ఆదేశాను సారము పాఠశాల యాజమాన్యం ద్వారా ప్రతి పాఠశాల విద్యార్థి తల్లి తండ్రులకు రహదారి భద్రతకు సంబంధించి ప్రమాణ పత్రం ప్రతిజ్ఞ పత్రం అందించడం జరిగింది . ఈ కార్యక్రమం లో డి టి ఓ, లక్ష్మణ్, తో పాటు,ఎం వి ఐ పి శంకర్ నారాయణ,ఏ ఎం వి ఐ శ్రీకాంత్ రెడ్డి,ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్సభ్యులు ట్రాస్మా, ప్రెసిడెంట్ శ్రీనివాస్ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ ప్రెసిడెంట్ జే మల్లారెడ్డి , టి పి ఎస్ ఏ, ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి ఇతర సభ్యుల పాల్గొన్నారు.నిసిద్దిపేట మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీ పి శంకర్ నారాయణ సాయంత్రం పలు పాఠశాల బస్ లను తనికి చేయడం జరిగింది..ఇందులో భాగంగా డ్రైవర్స్ లకి అతి వేగంగా బస్ నడపవొద్దని,పరిమితికి మించి పిల్లలను ఎక్కించుకోవొద్దని,నిసెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవొద్దని,విధిగా డ్రైవర్ యూనిఫార్మ్,ధరించాలని,సమయాను సారం లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని బస్ కి సంబంధించిన ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్ వంటి పత్రాలను వెంటే ఉంచుకోవాలని సూచించారు..

## రామదాసు మండపంలో శ్రీ స్వామివారి రాపత్తు సేవ



**భద్రాచలం, జనవరి 05. ( మన వార్త ప్రతినిధి).**భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో ధనుర్మాసంలో జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో భాగంగా సాయంత్రం/రాత్రి జరిగే ప్రత్యేక సేవలు. పగలు జరిగే "పగలుపత్తు" సేవల తర్వాత స్వామివారికి రాత్రివేళ జరిగే ఉత్సవాలే రాపత్తు సేవలు, ఇందులో భాగంగా సోమవారం నాడు రామదాసు మండపంలో స్వామి వారి సేవ జరిగినది.

## మోసం చేసి తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని ఆందోళన

**-దేవాపూర్ లో సీపతి రంజిత్ కుమార్ ఇంటి ముందు టెంట్ వేసి బాధితుల ధర్నా...**

**మంచిర్యాల, జనవరి 05 (మన వార్త ప్రతినిధి):**భూమి ఇస్తామని చెప్పి మోసం చేసి తీసుకున్న 20 లక్షల రూపాయలు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్ లో సీపతి రంజిత్ కుమార్ అనే వ్యక్తి ఇంటి ముందు మంచిర్యాల ఎంసీసీ శ్రీనివాస కాలనీకి చెందిన చీపిరిశెట్టి సుధాకర్ తన కుటుంబంతో ఆందోళనకు దిగారు. డబ్బులు తీసుకున్న సీపతి రంజిత్ కుమార్ ఇంటి ముందు కుటుంబంతో సహా టెంట్ వేసి బైఠాయించి ధర్నాకు దిగారు. చీపిరిశెట్టి సుధాకర్ 2020లో సీపతి రంజిత్ కుమార్ భూమి అమ్ముతామని చెప్పి 20 లక్షలు రూపాయలు తీసుకొని మోసం చేశాడన్నారు. డబ్బులు తిరిగి ఇవ్వాలని అడగగా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారన్నారు. తన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని, డబ్బులు ఇచ్చే వరకు తిరిగి వెళ్లమని బాధిత కుటుంబీకులు సీపతి రంజిత్ కుమార్ ఇంటి ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు.





తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించమని స్పష్టం చేశారు. దీంతో పోలీసులు చేరుకొని పోలీస్ స్టేషన్ కు ఇరువురిని పిలిపించి మాట్లాడుతామని అప్పటి వరకు ఆందోళన విరమించాలని చెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం కాసిపేట ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాధిత కుటుంబీకులు చీపిరిశెట్టి సుధాకర్, అనసూర్యలు మాట్లాడుతూ, 2020లో శ్రీనివాస గార్డెన్ వద్ద భూమి ఉందని, భూమి అమ్ముతామని చెప్పి 20 లక్షలు రూపాయలు దేవాపూర్ కు చెందిన సీపతి రంజిత్ కుమార్ తీసుకున్నట్లు తెలిపారు. డబ్బులు ఇచ్చి రాయించుకున్న పత్రాలు, తిరిగి ఇస్తామని రాసి ఇచ్చిన మొత్తం పత్రాలను, ఒప్పంద పత్రాలు సాక్షాలతో సహా చూపించారు. సింగరేణిలో పదవి విరమణ పొందగా వచ్చిన డబ్బులను మొత్తం పిల్లల భవిష్యత్తు కోసం భూమి కొనుగోలు చేసేందుకు సీపతి రంజిత్ కుమార్ కు అందించినట్లు తెలిపారు. కాని భూమి ఇవ్వకుండా తిప్పించుకుంటున్నాడని, తర్వాత మోసపోయామని గ్రహించినట్లు తెలిపారు. ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని చెప్పగా ఆసలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు, అధికారులు తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబీకులు కొండ వెంకటేష్, శృతి లు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం చట్ట ప్రకారం నేరం,నిరోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**సిద్దిపేట జిల్లా జనవరి 5, ( మన వార్త ప్రతినిధి)** కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్ సురక్ష అభియాన్/ రహదారి భద్రత అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె ప్రవీణ్ కుమార్,సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల విద్యార్థులకు రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్ గురించి చెప్పడం జరిగింది.మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం చట్ట ప్రకారం నేరం,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి,మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.నిరోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలినివిద్యార్థిని విద్యార్థులు నేర్చుకున్న ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి తల్లిదండ్రులకు తెలియపరచాలని సూచించారు.నిసిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్, ఆదేశానుసారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.నివిద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. మరియు కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు.నిమోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు.నిరోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు.నిజరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.నిట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్ రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నల్స్ ఎలా ఉంటాయి, ఎలా పాటించాలి అనే అంశంపై ట్రాఫిక్ సిగ్నల్ చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. సునీత, వైస్ ప్రిన్సిపాల్, ఎన్ సి సి, ఇంచార్జ్ కృష్ణయ్య మరియు కానిస్టేబుల్ అఖిల్, పాల్గొన్నారు.

## సిఎం కప్ గ్రామస్థాయి ఎంపికల నమోదు

**-జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హనుమంత రెడ్డి...**



**మంచిర్యాల, జనవరి 05 (మన వార్త ప్రతినిధి):** సిఎం కప్ తెలంగాణ- 2025 (2వ ఎడిషన్) కొరకు గ్రామస్థాయి ఎంపికల నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హనుమంత రెడ్డి ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విభాగాల క్రీడాకారులు గ్రామస్థాయి ఎంపికల కోసం తప్పనిసరిగా ఆన్ లైన్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. https://satg.telangana.gov.in/cmcup/ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆసక్తి గల క్రీడాకారులు తక్షణమే తమ వివరాలు నమోదు చేసుకోవాలని, ఇతర వివరాల కొరకు 9963539234 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు

## అక్రమంగా తరలిస్తున్న ఆవులను గోశాలకు తరలింపు..



**జమ్మికుంట, జనవరి 05( మన వార్త ప్రతినిధి):**అక్రమంగా తరలిస్తున్న 32ఆవులను గోశాలకు తరలించారు.జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలో డిసెంబర్ 29 న హుజురాబాద్ మండలం ధర్మరాజు పల్లి గ్రామానికి చెందిన జక్కుల ఓదెలు, మెట్లపెల్లి గ్రామం నుండి ధర్మరాజు పల్లెకు తరలించే క్రమంలో గమనించిన వావిలాల ప్రజలు అనుమానం రావడంతో జమ్మికుంట మండల గోరక్ష ప్రముఖ్ దేవులపల్లి నవీన్ కి సమాచారం అందించగా వెంటనే స్పందించిన నవీన్ వావిలాలకు చేరుకొని పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై అందే సతీష్ అక్కడికి చేరుకుని విచారించగా ఓదెలు తను పెంచుకొనుటకు కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చెందిన సంగని సంపత్ వద్ద విక్రయించానని వాటిని పెంచుకొనుటకు తీసుకెళుతున్నానని చెప్పగా అక్కడి గ్రామస్తులు వాటిపై అనుమానం ఉందని ఎస్ఐకి తెలపగా గ్రామంలో ఉన్న గౌడ సంఘ భవనంలోని స్థలంలో వాటిని ఉంచి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఓదెలపై కేసు నమోదు చేసి ఆవులను భూపాలపల్లి గోశాలకు నవీన్ ఆధ్వర్యంలో పోలీసులు తరలించారు. ఈ సందర్భంగా దేవులపల్లి నవీన్ మాట్లాడుతూ ఈ ఆవుల సమాచారం అందించిన గ్రామ సర్పంచ్ కొండ అర్జున్ కు గ్రామ ప్రజలకు ముఖ్యంగా పోలీస్ సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆవులను పెంచుకోవడానికి తప్ప క్రయవిక్రయాలను చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. వెంట గంధం అంజి, చిలుక రాజు, బిసాడి రాజు, కౌశిక్, వీరగోని రాజయ్య , జెసిబి సదానందం, రాజేందర్, సందీప్, జయకర్, కొండ హరీష్, రాగల్ల మహేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ



**-విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి..**

**-చంద్రుపట్ల గ్రామపంచాయతి సర్పంచ్ అనుములు సంధ్యారాణి..**

**వాజేడు జనవరి 5 మనవార్త** చంద్రుపట్ల ఎంపియుపి పాఠశాలను సోమవారం రోజున సర్పంచ్ అనుముల సంధ్యారాణి, ఉపసర్పంచ్ జైని ప్రసన్న మొదటిసారి సందర్శించారు.సర్పంచ్, ఉపసర్పంచ్ ను పాఠశాల ఉపాధ్యయులు సన్మానించారు.ఉపాధ్యయులు పాఠశాలలో ప్రహరీ నిర్మించాలని, పాఠశాలలో స్లాబ్ కు పెచ్చులు ఉడుతున్నాయని గ్రామపంచాయతీలో లేక మండల పరిషత్ లో పనులు సెంక్షన్ చేయించి సమస్య పరిస్కారం అయ్యేవిధముగా చొరవ చూపాలని దరఖాస్తు ఇచ్చారు.అనంతరం సర్పంచ్ సంధ్యారానీ, ఉపసర్పంచ్ ప్రసన్న పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనంను తనిఖీ చేసారు.భోజనం వండే మహిళ సభ్యులతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం వడ్డించాలని అదేచించారు. అనంతరం గ్రామపంచాయతి సిబ్బంది పిచ్చిమొక్కలకు శుభ్రం చేయుటను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,వార్డ్ సభ్యులు ఇర్ప సత్యనారాయణ, గ్రామస్తులు దుర్గం నవీన్, గోగు తిరుపతిరావు, తొంగళి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య

**-జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్...**

**మంచిర్యాల, జనవరి 05 (మన వార్త ప్రతినిధి):**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలోని సంక్షేమ వసతిగృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ తెలిపారు. సోమవారం వసతి గృహాల సంక్షేమ అధికారులతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ ఉపసంచాలకులు మాట్లాడుతూ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలో కొనసాగుతున్న సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన పూర్తి సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల నమోదులు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, వసతి గృహాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తత చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలోని వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు తయారుచేసిన 2026 నూతన సంవత్సరం గ్రీటింగ్ కార్డులను జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనం సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, అన్ని శాఖల అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్డబ్ల్యూఓ ధర్మానంద్ గౌడ్, డి చందన, కుమారస్వామి, వసతి గృహ సంక్షేమ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ 02 రోజుల జైలు శిక్ష





**-సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 34 మందికి ₹3,48,500/- రూపాయల జరిమానా...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 5,( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 34 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి, 34 మందిని హాజరుపరచగా విచారణ చేసి మందికి ₹3,48,500/- రూపాయల జరిమాన, ఇద్దరికీ 02 రోజుల జైలు శిక్ష విధించారు.నిఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డ వాళ్ల కి పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి...



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**


**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 5** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.నిసోమవారం రోజు ఆయన రాజపేట మండలం నర్సాపూర్, బసంతపురం గ్రామాలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. గ్రామాలలో స్లాబ్ దశ వరకు పూర్తి అయిన ఇంటిని పనులను ఆయన దగ్గరుండి పరిశీలించారు.నిఇటుక , ఇసుక , ఎంత రేటు కి కొనుగోలు చేశారు అని అడిగారు. మేస్త్రీ కి ఇంటి నిర్మాణానికి రూపాయలు ఎంత రేటు మాట్లాడారని అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ వరకు 3 దశలో బిల్లులు వచ్చాయా అని అడిగారు.నిమిగిలిన పనులను కూడా త్వరగా పూర్తి చేసుకుంటే ఫైనల్ బిల్లు కూడా పడుతుంది..మీదే ఆలస్యం త్వరగా మిగిలిన పనులు పూర్తి చేసి గృహప్రవేశం చేసుకోవాలని అన్నారు. గ్రామాలలో కొత్తగా పాలకవర్గాలు ఏర్పాటు అయ్యాయి కాబట్టి గ్రామంలో ఒకసారి శానిటేషన్ పనులను చేయించాలి. రెండు గ్రామాలలో రోజు ఒక వార్డు చొప్పున మొత్తం పారిశుద్ధ్య పనులకు చేయించాలన్నారు. మీ మీ గ్రామాలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విజయ్ సినిమా ప్రభావంతో మళ్లీ ట్రెండింగ్‌లోకి భగవంత్ కేసరి..




**హైదరాబాద్** కోలీవుడ్‌లో భారీ అంచనాల మధ్య తెరకెక్కిన దళపతి విజయ్ తాజా చిత్రం జన నాయకుడు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. హెచ్ వినోద్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా జనవరి 9న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదలైన ప్రచార వీడియోతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఇదే సమయంలో ఈ చిత్ర కథపై సాగుతున్న పోలికల చర్చకు కొత్త ఊపొచ్చింది. జన నాయకుడు కథ బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరికి సమీపంగా ఉందన్న ప్రచారం కొంతకాలంగా వినిపిస్తుండగా, తాజా ప్రచార వీడియో తర్వాత ఆ చర్చ మరింత బలపడింది.నిఈ చర్చ ప్రభావంతో భగవంత్ కేసరి చిత్రం మళ్లీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రముఖ డిజిటల్ ప్రసార వేదికలో ప్రదర్శితమవుతున్న ఈ సినిమా దాదాపు రెండేళ్ల తర్వాత మళ్లీ అగ్రస్థానంలో ట్రెండింగ్‌గా నిలిచింది. జన నాయకుడు విడుదల తేదీ దగ్గరపడటంతో కథా పోలికలను గమనించాలనే ఆసక్తితో ప్రేక్షకులు భగవంత్ కేసరిని తిరిగి చూస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పోలికల అంశంపై దర్శకుడు హెచ్ వినోద్ స్పందిస్తూ, ఈ ప్రచారాన్ని పూర్తిగా ఖండించలేనని, అలాగే ధృవీకరించనని స్పష్టం చేశారు. సినిమా చూసిన తర్వాతే ప్రేక్షకులు నిర్ణయానికి రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. భగవంత్ కేసరి దర్శకుడు అనిల్ రావిపూడి కూడా విడుదలైన తర్వాతే అసలు విషయం అర్థమవుతుందని తెలిపారు. విజయ్‌తో తాను పలుమార్లు చర్చించానని, కథలో కొత్తదనం ఉంటుందని సంకేతాలు ఇచ్చారు.నిప్రచార వీడియోను గమనిస్తే తండ్రి కుమార్తె మధ్య భావోద్వేగాలు, దేశ భద్రతకు సంబంధించిన అంశాలు కీలకంగా కనిపిస్తున్నాయి. భగవంత్ కేసరిలో ఒక గార్డియన్ పాత్రలో తండ్రి అమ్మాయిని ధైర్యవంతురాలిగా తీర్చిదిద్దే అంశం ప్రధానంగా సాగుతుంది. అదే తరహాలో జన నాయకుడులో విజయ్ ఒక అధికారిగా, ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న కుమార్తె తండ్రిగా కనిపిస్తున్నారు. అయితే ఇందులో రాజకీయ నేపథ్యం, దేశానికి ముప్పుగా మారే పరిణామాలను కలిపి కథను కొత్త దిశగా నడిపినట్టు తెలుస్తోంది. ఈ చిత్రంలో విజయ్ సరసన పూజా హెగ్డే నటిస్తుండగా, సునీల్, మమితా బైజు, ప్రియమణి, బాబీ డియోల్, గౌతమ్ మీనన్, ప్రకాష్ రాజ్, నరైన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. విజయ్ చివరి సినిమాగా ప్రచారం జరుగుతుండటంతో జన నాయకుడుపై అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి.

# టీ20 ప్రపంచకప్‌కు పాకిస్థాన్ జట్టు ప్రకటన




**లాహోర్** ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తాత్కాలిక జట్టును అధికారికంగా ప్రకటించింది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ఈ మెగా టోర్నీపై ప్రపంచవ్యాప్తంగా అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్న వేళ పాకిస్థాన్ తీసుకున్న ఈ నిర్ణయం ఆసక్తిని రేపుతోంది. ఇప్పటికే భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్ వంటి దేశాలు తమ జట్లను ప్రకటించగా తాజాగా పాకిస్థాన్ కూడా పదహారు మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది.నిఈ జట్టుకు సల్మాన్ అలీ ఆఘాను కెప్టెన్‌గా నియమించడం చర్చనీయాంశంగా మారింది. అనుభవం, యువత కలయికగా జట్టును రూపొందించినట్లు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. బాబర్ ఆజమ్, షాహీన్ అఫ్రిది, షాదాబ్ ఖాన్ వంటి స్టార్ ఆటగాళ్లతో పాటు యువ ఆటగాళ్లకు కూడా అవకాశాలు కల్పించడం విశేషం. ఇటీవలి కాలంలో ఫామ్‌లో ఉన్న పలువురు యువ క్రికెటర్లను ఎంపిక చేయడం ద్వారా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకున్నట్లు తెలుస్తోంది.నితాత్కాలిక జట్టులో చోటు దక్కినప్పటికీ కొందరు సీనియర్ ఆటగాళ్లకు అవకాశం దక్కకపోవడం అభిమానుల్లో నిరాశను కలిగించింది. మరోవైపు శ్రీలంకతో జరిగే టీ20 సిరీస్ అనంతరం తుది జట్టును ప్రకటిస్తామని పీసీబీ స్పష్టం చేసింది. ఆ సిరీస్‌లో ఆటగాళ్ల ప్రదర్శన ఆధారంగానే తుది ఎంపిక ఉంటుందని పేర్కొంది. ఫిట్‌నెస్, ఫామ్, జట్టు అవసరాలను బట్టి మార్పులు చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.నిఈ ప్రపంచకప్‌లో పాకిస్థాన్ గ్రూప్‌లో భారత్‌తో పాటు ఇతర దేశాలతో తలపడనుంది. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా భారత్‌తో జరిగే మ్యాచ్‌పై ఇప్పటికే భారీ ఆసక్తి నెలకొంది. ఈ మ్యాచ్‌ను అభిమానులు హోరాహోరీ పోరాటంగా భావిస్తున్నారు. గత ప్రపంచకప్‌ల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి ట్రోఫీ గెలవడమే లక్ష్యంగా పాకిస్థాన్ జట్టు సిద్ధమవుతోందని జట్టు వర్గాలు చెబుతున్నాయి.నిటీ20 ఫార్మాట్‌లో పాకిస్థాన్‌కు ఉన్న బలమైన బౌలింగ్ దళం ఈ టోర్నీలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో బ్యాటింగ్ విభాగంలో నిలకడగా ఆడగలిగితే జట్టు టైటిల్‌కు గట్టి పోటీ ఇస్తుందని చెబుతున్నారు. ప్రపంచకప్‌కు ముందు జరిగే సిరీస్‌లు, శిబిరాలతో జట్టు మరింత పదును పెట్టుకునే అవకాశముందని పీసీబీ ఆశాభావం వ్యక్తం చేసింది.నిపాకిస్థాన్ తుది జట్టునిసల్మాన్ అలీ ఆఘా (కెప్టెన్), బాబర్ ఆజమ్, షాహీన్ అఫ్రిది, ఉస్మాన్ ఖాన్ (వికెట్ కీపర్), షాదాబ్ ఖాన్, మొహమ్మద్ నవాజ్, ఫహీమ్ అష్రఫ్, హారిస్ రౌఫ్, ఫకర్ జమాన్, మొహమ్మద్ వసీం జూనియర్, నసీం షా, అబ్దుల్ సమద్, సాహిబ్‌జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, అబ్రార్ అహ్మద్

# ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ చిత్రంపై హైప్ పీక్స్‌కు..




**హైదరాబాద్** మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కన్నడ స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటిస్తున్న చిత్రంపై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కేజీఎఫ్, సలార్ వంటి ఘన విజయాల తర్వాత ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్‌తో సినిమా చేస్తున్నాడన్న వార్తతోనే అభిమానుల్లో భారీ ఉత్సాహం నెలకొంది. ఈ చిత్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కించాలని దర్శకుడు గట్టిగా నిర్ణయించుకున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్టీఆర్‌కు కెరీర్‌లో మరిచిపోలేని బ్లాక్‌బస్టర్ ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రతి సన్నివేశాన్ని అత్యంత జాగ్రత్తగా తెరకెక్కిస్తున్నారని సమాచారం. చిన్న వివరాల విషయంలో కూడా ఎక్కడా రాజీ పడకుండా సంపూర్ణతపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.నిఈ చిత్రాన్ని నిర్మిస్తున్న మైత్రి మూవీ మేకర్స్ సంస్థ దీనిని అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌గా తీసుకుంది. ఇటీవల నిర్మాత రవి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చకు దారితీశాయి. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సెట్లో ఈ సినిమా తాజా షెడ్యూల్ ప్రారంభమైంది. ఈ దశలో ప్రధాన పాత్రల మధ్య కీలక సన్నివేశాలతో పాటు ఎన్టీఆర్‌పై ఫోకస్ చేసిన శక్తివంతమైన యాక్షన్ ఘట్టాన్ని కూడా చిత్రీకరిస్తున్నారని టాక్.నిహైదరాబాద్ షెడ్యూల్ పూర్తైన తర్వాత ఎన్టీఆర్ మరోసారి విదేశాలకు వెళ్లనున్నారని సమాచారం. అక్కడ జరిగే షెడ్యూల్‌తో సినిమా టాకీ భాగం దాదాపుగా పూర్తవుతుందని తెలుస్తోంది. భారీ స్థాయిలో, అద్భుతమైన యాక్షన్ ఘట్టాలతో ఈ చిత్రాన్ని ప్రేక్షకులకు కన్నుల పండుగలా అందించేందుకు బృందం ప్రణాళికలు రచిస్తోంది. ఈ సినిమాకు డ్రాగన్ అనే శీర్షికను ఖరారు చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. కథ అంతర్జాతీయ నేపథ్యంతో సాగుతుండటంతో ఈ శీర్షిక సరిపోతుందని భావిస్తున్నప్పటికీ అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఈ చిత్రంలో ఎన్టీఆర్ మాస్ యాక్షన్‌తో పాటు భావోద్వేగాల పరంగా కూడా కొత్త కోణంలో కనిపించనున్నాడని సమాచారం.

# ఇండియాలో ఆడమన్న బంగ్లాదేశ్..




**-టీ20 షెడ్యూల్ మార్పుపై ఐసీసీ కసరత్తు...**

**ముంబై** 2026 టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి నెల రోజుల ముందే అంతర్జాతీయ క్రికెట్‌లో అనూహ్య సంక్షోభం తలెత్తింది. భారత్ ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో తమ మ్యాచ్‌లను ఇండియాలో ఆడేది లేదని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు స్పష్టంగా తెలిపింది. తమ ఆటగాళ్ల భద్రతపై తీవ్ర ఆందోళనలు ఉన్నాయని పేర్కొంటూ తమ మ్యాచ్‌లన్నింటినీ శ్రీలంకకు తరలించాలని ఐసీసీకి అధికారికంగా విజ్ఞప్తి చేసింది. ఈ నిర్ణయంతో టోర్నమెంట్ నిర్వహణలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.నిఇటీవల భారత్, బంగ్లాదేశ్ మధ్య దౌత్య సంబంధాల్లో ఏర్పడిన ఉద్రిక్తతలు ఈ వివాదానికి కారణంగా మారాయి. ఈ పరిణామాల మధ్య బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌కు సంబంధించిన ఐపీఎల్ ఒప్పందాన్ని రద్దు చేయాలని కోల్‌కతా జట్టుకు భారత క్రికెట్ బోర్డు ఆదేశాలు ఇవ్వడం బంగ్లాదేశ్‌లో తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది. తమ దేశ క్రికెటర్‌ను అవమానించిన చోట తమ జాతీయ జట్టు ప్రపంచకప్ ఎలా ఆడుతుందని అక్కడి క్రీడా వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.నిఈ వ్యవహారంపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంలోని యువజన, క్రీడల సలహాదారు ఘాటుగా స్పందించారు. తమ దేశం, క్రికెటర్లు, జట్టును అవమానిస్తే సహించబోమని, బానిసత్వపు రోజులు ముగిశాయని వ్యాఖ్యానించారు. ఒప్పందం ప్రకారం ఆడుతున్న ఆటగాడికే భద్రత లేని పరిస్థితుల్లో జాతీయ జట్టుకు ఎలా రక్షణ ఉంటుందో ఆలోచించాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఈ నిర్ణయం తీసుకొని ఐసీసీని ఆశ్రయించినట్లు సమాచారం.నిఫిబ్రవరి 7న ప్రపంచకప్ ప్రారంభం కానుండగా, చివరి నిమిషంలో వచ్చిన ఈ విజ్ఞప్తి ఐసీసీకి పెద్ద సవాలుగా మారింది. ఇప్పటికే బంగ్లాదేశ్‌కు అనుకూలంగా సరిహద్దుకు సమీపంలోని కోల్‌కతాలో గ్రూప్ మ్యాచ్‌లను షెడ్యూల్ చేశారు. ఇప్పుడు హఠాత్తుగా శ్రీలంకలో వేదికలు, వసతి, భద్రతా ఏర్పాట్లు చేయడం నిర్వాహకులకు క్లిష్టంగా మారింది. ఈ నేపథ్యంలో ఐసీసీ కొత్త షెడ్యూల్ రూపొందించే పనిలో నిమగ్నమైందని క్రీడా వర్గాలు చెబుతున్నాయి.నిముందుగా ఖరారైన షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ తన తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న వెస్టిండీస్‌తో, ఫిబ్రవరి 9న ఇటలీతో, ఫిబ్రవరి 14న ఇంగ్లండ్‌తో కోల్‌కతాలో ఆడాల్సి ఉంది. చివరి గ్రూప్ మ్యాచ్‌ను ముంబై వేదికగా నేపాల్‌తో ఆడాల్సి ఉంది. ఈ గందరగోళం నడుమే లిట్టన్ కుమార్ దాస్ నాయకత్వంలో 15 మంది సభ్యులతో కూడిన ప్రపంచకప్ జట్టును బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రకటించడం విశేషంగా మారింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## దరిపల్లి అంగన్వాడి పర్యవేక్షణ కమిటీ ఛైర్మన్గా సర్పంచ్ మానస మహిపాల్ రెడ్డి...




**చిన్న శంకరంపేట జనవరి 5 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం దారిపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడిస్తాయి పర్యవేక్షణ మరియు సహాయక కమిటీని నూతనంగా సూపర్వైర్ అంజమ్మ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు, అంగన్వాడి పర్యవేక్షణ కమిటీ అధ్యక్షురాలుగా స్థానిక సర్పంచ్ మానస మహిపాల్ రెడ్డి, అనంతరం అంగన్వాడి కేంద్రంలోని మూడు వేలు నిండిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు గర్భిణులకు బాలింతలకు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మానస మహిపాల్ రెడ్డి ఉపసర్పంచ్ మహేందర్ తో పాటు వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్ పద్మ, ఆశ వర్కర్లు వివో ప్రతినిధులు, కిషోర బాలిక సైన్స్ టీచర్, తోపాటు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన తండావాసులు...



**నార్సింగి జనవరి 5 ( మన వార్త ప్రతినిధి )** తాము గత 15 సం నుంచి సేవాలాల్ జయంతి అదే స్థలంలో నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా అక్కడే జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవడం కోసం అనుమతులు ఇవ్వాలని పెద్ద తాండా నాయకులు బిక్యా నాయక్, నితిన్ నాయక్, సక్రూ నాయక్ తహసీల్దార్ గ్రేస్ బాయి కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ మండల పరిధిలోని పెద్ద తాండా, చిన్న తాండా, జప్తి శివునూరు తాండా, శంఖాపూర్ తాండా, వల్లభాపూర్ తండా వాసులము గత 15 సంవత్సరాలుగా మండల కేంద్రంలో తమ ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని, అక్కడ సేవాలాల్ జెండా ఏర్పాటు చేశామని తెలిపారు. అటవీ శాఖ అధికారులు ఆ స్థలం అటవీశాఖకు సంబంధించిందని అక్కడ ఏర్పాటు చేసిన సేవాలాల్ మహారాజ్ జెండా ను తొలగించారని అన్నారు. జెండా తొలగించిన వారి పై చర్యలు తీసుకోవాలని, మా గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ జయంతి ఉత్సవాలను 15 ఏళ్లుగా నిర్వహిస్తున్న స్థలంలోనే నిర్వహించడానికి అనుమతులు ఇవ్వాలని తహసీల్దార్ గ్రేస్ బాయి కి వినతి పత్రం అందజేశామని అన్నారు. తహసీల్దార్ సానుకూలంగా స్పందించారని, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

## మన వార్త తో మార్పు ..



**జమ్మికుంట, జనవరి 05( మన వార్త ప్రతినిధి):** పట్టణంలోని అంబేద్కర్ మోత్కులగూడెం లోని హైమాస్ట్ లైట్లు వెలగక కూడలి చీకటిమాయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మన వార్త పత్రికలో వచ్చిన వెలగని లైట్లు కూడలి చీకటి అనే వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించి నిహైమాస్ట్ లైట్లను మరమ్మతులు చేశారు.లైట్లు వెలగడంతో కూడలి చీకటి నుండి వెలుగులోకి వచ్చింది.వెలుగులు చిమ్మడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## భారీ కాన్వాయగా మెదక్ కు తరలి వెళ్ళిన సర్పంచులు....



**చిన్న శంకరంపేట జనవరి 5 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచి మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడి ప్రమాణ స్వీకారశీ కోసం మండలంలోని సర్పంచులు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడి ప్రమాణస్వీకారం కోసం మెదక్ వెళు_న్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలకు మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఘన స్వాగతం పలికారు, అనంతరం మండల కేంద్రంలో నుండి భారీ బైక్ ర్యాలీగా మెదక్ తరలి వెళ్లారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మనోహరాబాద్ మహిపాల్ రెడ్డి, నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, రాజిరెడ్డి మోహన్ నాయక్ జంగార్రై సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యాదవరావు, శివకుమార్, రమేష్ గౌడ్, రాజాసింగ్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన..



**జమ్మికుంట,జనవరి 05( మన వార్త ప్రతినిధి):** జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా నిజమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల వారిగా కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూం, ఎన్నికల కౌంటింగ్ చేసే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో 60 పోలింగ్ కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.వుండాలని ఆయన వెంట టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ మృతికి లియాఫి సంఘం నాయకుల ఆర్థిక సాయం....



**పెబ్బేరు.జనవరి05 (మన వార్త ప్రతినిధి)** వనపర్తి ఎల్ఐసి బ్రాంచ్ లో ఏజెంటుగా పనిచేస్తున్న జగదీశ్వర్ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందగా విషయం తెలుసుకున్న వనపర్తి ఎల్ఐసి బ్రాంచ్ లియాపి సంఘం నాయకులు సోమవారం వనపర్తి పట్టణ కేంద్రంలో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వనపర్తి బ్రాంచ్ లియాఫి యూనియన్ తరపున 25వేల రూపాయలు మరియు ఏజెంట్ మిత్రుల సహకారంతో 25వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వనపర్తి బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్లకు ఎలాంటి ఆపద వచ్చిన ఎల్లవేళలా లియాఫి యూనియన్ అండగా ఉంటుందని లియాఫి సంఘం అధ్యక్షుడు కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో లియాఫి సంఘం కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి ఆర్ జే. ప్రభాకర్, బ్రాంచ్ మేనేజర్ చక్రవర్తి,ఏబీఎం మహేష్,ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కళ్యాణ్,మరియు జోనల్ లీడర్లు తిరుపతయ్య,నరేందర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు ఇందిరామన్యం,వైస్ ప్రెసిడెంట్ కతాల్ మియా,నాగరాజు,రామచందర్,మన్యం,నక్క కృష్ణయ్య,కృష్ణ మరియు ఏజెంట్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం..

**జమ్మికుంట, జనవరి 05( మన వార్త ప్రతినిధి):** ప్రాథమిక సహకార సంఘాలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని రాష్ట్ర నాయకులునితోవిటి సదానంద చారి,కాసుల కిరణ్ కుమార్ ఆరోపించారు.సోమవారం మీడియాతో మాట్లాడారు.నితెలంగాణ రాష్ట్ర




విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటిస్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాదు సంస్థకు అనుబంధ సంఘాలైన ప్రాథమిక విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీల లిమిటెడ్ సంఘాలకు గత ప్రభుత్వం 2018– 19 సంవత్సరంలో ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరించి ఒక్క రూపాయి బడ్జెట్ ఇవ్వలేదని చెప్పారు. 2023 సంవత్సరంలో జూన్ నెలలో గత ప్రభుత్వం ఐదో నెంబర్ జీవో తీసి చేతివృత్తులకు అనే లక్ష రూపాయల సబ్సిడీ ప్రకటించి గతంలో ఆన్లైన్ చేసుకున్న దరఖాస్తులను పట్టించుకోకుండా వ్యక్తిగత రుణాలు వారికి ఇష్టం వచ్చిన వారికి ఇచ్చారని అన్నారు.నిఅభయా హస్తం మేనిఫెస్టో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అసెంబ్లీ ఎన్నికలు 2023 సంవత్సరం పేజీ నెంబర్ 16 బిసి డిక్లరేషన్ ఈ చేతి వృత్తులకు సహాయం క్రమ సంఖ్య నెంబర్ 13 లో బీసీ కార్పొరేషన్లు ఫెడరేషన్ కింద నమోదైన ప్రతి సొసైటీకి ఎన్నికల నిర్వహణ మరియు పది లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించిన నేపథ్యంలో మా యొక్క తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటిస్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ అనుబంధ సొసైటీలకు బడ్జెట్ కేటాయించాలని గతంలో 2018 సంవత్సరంలో ఆన్ లైన్ దరఖాస్తులను లబ్ధిదారుల పెండింగు దరఖాస్తులకు నిధులు వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.1964 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా సహకార చట్ట ప్రకారంగా 11 మంది నుండి 15 మంది వరకు సభ్యులు కలిసి రిజిస్ట్రేషన్ చేసుకుని అట్టి సంఘాలను తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటిస్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ నందు అనుబంధ సంఘాలు గుర్తింపు పొందినవి ఈ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షలు సబ్సిడీ ఇస్తామని ఏనాటికి కూడా రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులైన 1 ఇనుము 2 కర్ర 3 ఇత్తడి 4 శిల్పి 5 బంగారం కుల చేతివృత్తులతో పాటుగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వము బిసి కామారెడ్డి డెకరేషన్ లో చెప్పిన విధంగా వెంటనే కో ఆపరేటివ్ సొసైటీలకు 10 లక్షల సబ్సిడీ రుణాలుఆర్థిక సహాయం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నడుస్తున్న 11 బిసి కులాల ఫెడరేషన్ల లను కార్పొరేషన్ సంబంధించిన 11 మంది 15 మంది వరకు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొనుటకు గతంలో ఆన్ లైన్ సిస్టం లను ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వము సి సి జి ఆన్ లైన్ నిలిపి వేసిశీదని, సి సి జి కి కట్టవలసిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వంవెంటనే చెల్లించి ఆన్ లైన్ లను పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. 11 బీసీ కులాల ఫెడరేషన్ లను కార్పొరేషన్లను సంబంధించిన సహకార సంఘాలను మరియు మహిళ సొసైటీలను డ్వాక్రా మరియు శ్రీనిధి మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీతో అప్పు గ్రామీణ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా స్వయం సహాయక మహిళా బృందాలకు మంజూరు చేస్తున్న ఆర్థిక సాయం రాష్ట్ర ప్రభుత్వము ఈ విశ్వబ్రాహ్మణ ప్రాథమిక మహిళ సహకార సంఘాల పాటుగా 11 బీసీ కులాల ఫెడరేషన్లు కార్పొరేషన్లు మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు.నితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సహకార సొసైటీలకు 11 ఫెడరేషన్లు కార్పొరేషన్లు సహకార సంఘాలకు రిజిస్టర్ అయినటువంటి సొసైటీలకు రాష్ట్ర ప్రభుత్వము ఒకే సమయంలో ఎన్నికలు జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తొవిటి సదానందచారి, రాష్ట్ర కోశాధికారి కాసుల కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కటుకోజ్వల సదానందం, ఆకారపు రమేష్, కలికోట శారద, జిల్లా నాయకులు తేలుకుంట్ల వెంకటేష్, నాంపల్లి విశ్వరూప చారి పాల్గొన్నారు.

## స్వర్ణామృత ప్రాసన వితరణ..



**జమ్మికుంట, జనవరి 05( మన వార్త ప్రతినిధి):** స్వర్ణామృత ప్రాసన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో వితరణ చేశారు.జై శ్రీమన్నారాయణ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనములతో వికాసతరింగిని జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం వేంకటాద్రినగర్ జమ్మికుంటలో (వికాసతరంగిణి జమ్మికుంట శాఖ)ఆధ్వర్యంలో ఆరు నెలల పిల్లల నుండి 16 సంవత్సరాల పిల్లలకు సోమవారం ఉదయం 7:00 గంటల నుండి 9:00 గంటల వరకు పుష్యమి నక్షత్రం రోజున స్వర్ణామృత ప్రాసన వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు దాతలు సహకారంతో ఉచితంగా (మందు) స్వర్ణామృత ప్రాసన పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇకపై ఒక్కరికి రూ 50 తీసుకొననునట్లు దీనికి అందరి సహకరించాలని కోరారు.

## క్వింటాల్ పత్తి గరిష్ఠ ధర రూ 7,500..



**జమ్మికుంట, జనవరి 05 ( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తికి సోమవారంని రూ 7,500 పలికింది.14 వాహనాలలో 92 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు.నిమోడల్ ధర రూ 7,400, కనిష్ట ధర రూ. 7000 లకు వ్యాపారస్తులు కొనుగోలు చేసినట్లు కార్యదర్శి రాజా తెలిపారు. క్రయ విక్రయాలను మార్కెట్ చైర్ పర్సన్ స్వప్నా సదానందం పర్యవేక్షించారు.

## శాంతినగర్ గడ్డపై దళితుల రాజ్యాధికారానికి ఐక్య పోరాటం అవసరం

**- నరాల అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సభ సమావేశం..**

**- డాక్టర్ బీ ఆర్ అంబెడ్కర్ మనవడు యశ్వంత్ అంబేద్కర్ పిలుపు...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 5, మనవార్త.** బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనుమడు, బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఆర్‌పీఐ జాతీయ అధ్యక్షుడు యశ్వంత్ అంబేద్కర్ దళితులు తమ రాజ్యాధికార సాధన కోసం ఐక్యంగా



పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఆదివారం తార్నాక డివిజన్ శాంతినగర్ చౌరస్తాలో ఆర్‌పీఐ తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మేజర్ చంద్రకాంత్‌తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా శాంతినగర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శాంతినగర్, ఆర్యనగర్, వినుబనగర్ ప్రాంతాలకు చెందిన దళిత–బహుజన నాయకులు, స్థానికులతో సమావేశమై బహుజనుల ప్రస్తుత స్థితిగతులు, ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ..“రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో దళితుల హక్కుల సాధనకు సమిష్టి పోరాటమే మార్గం” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రిస్టియన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను, నరాల అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబడింది. అలాగే సీబీఎన్ నగర్ యూత్ అసోసియేషన్ నాయకులు నరాల మల్లేష్, వేణు, కరుణాకర్, దయాకర్, విఘ్నేష్, సుభాష్, కుమార్, ప్రకాష్, శంకర్ ప్రసాద్, పరమేష్, బన్నీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## ప్రేమించి మోసం చేసి, ఆమె ఆత్మహత్యకు కారణమైన డాక్టర్ అరెస్ట్...

**సిద్దిపేట జిల్లా, జనవరి 5( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట ఎ.సి.పి. రవీందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో హౌస్ సర్జన్‌గా పనిచేస్తున్న పేద



దళిత కుటుంబానికి ఎంబీబీఎస్ విద్యార్థిని బి. లావణ్య (23) జోగులాంబ గద్వాల జిల్లా మానోపాడు మండలం జల్లాపురం గ్రామం మృతురాలు గవర్నమెంట్ సాంఘిక సంక్షేమ పాఠశాలలో చదివి తదుపరి హైదరాబాద్ గచ్చిబౌలి లో గల గౌలిదొడ్డి క్యాంపస్ నందు ఇంటర్ పూర్తి చేసి సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ నందు ఎంబీబీఎస్‌లో చేరినది.ఆమె ట్రాక్ రికార్డ్ ప్రకారంగా చదువులో, ఆటలలో చురుకుగా ఉన్నట్టుగా తెలుస్తుంది. ఆమె తల్లిదండ్రులు కూలిపనిచేస్తూ జీవిస్తున్నారు. అక్క శిరీష హైదరాబాద్ సాఫ్ట్ వేర్ గా జాబ్ చేస్తుండగా లావణ్య సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఇంటర్న్‌షిప్ చేస్తోంది. అదే సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీనియర్ రెసిడెంట్‌గా డాక్టర్ జనరల్ మెడిసిన్ చదువుచున్న సికింద్రాబాద్ ఆల్వాలకు చెందిన ప్రణయ్ తేజ్‌తో గత సంవత్సరం జూలై నెలలో పరిచయం ఏర్పడి ప్రేమ సంబంధంగా మారింది, వివాహం చేసుకుంటానని నమ్మించి సన్నిహితంగా మెలిగిన ప్రణయ్ తేజ్ కుల భేదం కారణంగా వివాహానికి నిరాకరించడంతో లావణ్య తీవ్ర మనస్తాపానికి గురై జనవరి 3న లావణ్య తీవ్ర మనోవేదనతో మెడికల్ కాలేజీ హాస్టల్ రూమ్ నందు గడ్డి నివారణకు వాడే పారాక్విట్ మందును సెలైన్ ఎక్కించే సూది ద్వారా ఇంజక్షన్ చేసుకోవడంతో అపస్మారక స్థితిలో ఉండగా తన రూం మేట్స్ గుర్తించి చికిత్స గురించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుండి హైదరాబాద్ నిమ్స్‌కు తరలించగా, చికిత్స పొందుతూ నిమ్స్ ఆసుపత్రిలో మృతి చెందిననది. ఈ విషయంపై మృతురాలు అక్క శిరీష ఫిర్యాదు మేరకు సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ కేసు నమోదు చేసి కేసును దర్యాప్తు ను ప్రారంభించి నిందితుని ఆచూకీ గురించి సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్, ఎస్.ఐ వెంకటేశ్వర్లు టీంగా ఏర్పాటు చేసి పంపించగా నిందితుడైన ప్రణయ్ తేజ్ ను పట్టుకోని విచారణ ముద్దాయి బి.సి కంసాలి కులానికి చెందిన వ్యక్తి కాగా మృతురాలు దళిత సామాజిక వర్గానికి చెందినందున సెక్షన్ 108, 69 బి.ఎన్.ఎస్ మరియు ఎస్సీ / ఎస్టి చట్టం ప్రకారంగా అరెస్ట్ చేసి రిమాండ్ గురించి కోర్టుకు పంపించడం జరిగినదని అన్నారు. ఈ కేసును చదివించిన పోలీసులను ఆనందించారు.


## రైతు అభివృద్ధికి రైతు రిజిస్ట్రేషన్ అత్యంత కీలకం..



**-మండల వ్యవసాయ అధికారి అనురాధ...**

**మొయినాబాద్ జనవరి 05:మన వార్త ప్రతినిధి** రైతు అభివృద్ధికి రైతు రిజిస్ట్రేషన్ అత్యంత కీలకమని మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారి అనురాధ పేర్కొన్నారు. సోమవారం రైతు వేదికలో మాట్లాడుతూ రైతు రిజిస్ట్రేషన్ ద్వారా రైతుల వివరాలు ప్రభుత్వానికి స్పష్టంగా అందుబాటులోకి వస్తాయని, దీనివల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను రైతులకు సామర్థ్యవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందని అన్నారు. రైతు గుర్తింపు నమోదుతో పీఎం కిసాన్, రైతు బీమా, పంటల బీమా, ఎరువుల సరఫరా, విత్తనాల పంపిణీ, రాయితీ సబ్సిడీలు, వంటి పథకాలు సులభంగా రైతులకు అందుతాయని ఆమె తెలిపారు. భూ వివరాలు, పంట వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు ఒకే చోట నమోదు కావడం వల్ల రైతులకు అవసరమైన సేవలు వేగంగా అందుతాయని, తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అగ్రి స్టాక్, తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం ద్వారా ప్రతి రైతు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అనురాధ సూచించారు. రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా వివరాలతో సమీప రైతు సేవా కేంద్రం లేదా వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ను సంప్రదించి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. ఈ సేవ పూర్తిగా ఉచితమని, మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారి అనురాధ రైతులను కోరారు.

## కనకమామిడి శ్రీ వెంకటేశ్వర ఆలయంలో చోరీ..



**మొయినాబాద్ జనవరి 05:మన వార్త ప్రతినిధి** శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల ఆభరణాల తోపాటు నగదును అపహరించిన ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఫిర్యాదుదారుడు కనకమామిడి గ్రామానికి చెందిన కొండ లక్ష్మీకాంత్ రెడ్డి,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలోకి చొరబడి హుండీ పగలగొట్టి అందులో ఉన్న 1,15,000 వేల నగదు తోపాటు శ్రీదేవి అమ్మవారి బంగారు ఆభరణాల విలువ 3,75000 వేలు, భూదేవి అమ్మవారి బంగారు ఆభరణాల విలువ 2,10,000 వేల సుమారు మొత్తం 5,80,000 వేల విలువగల బంగారు ఆభరణాలతో పాటు నగదును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారని తెలిపారు. సోమవారం ఉదయం ఈ విషయాన్ని గమనించిన దేవాలయ అర్చకులు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చోరీపై ఆరా తీశారు. ఫిర్యాదుదారుడు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఎపిఫనీ దినోత్సవం దర్శనంగా మారిన విశ్వాసం మానవత్వానికి దారి చూపిన రోజు



**డెస్క్,** క్రైస్తవ సంప్రదాయంలో ఎపిఫనీ దినోత్సవానికి ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక గౌరవం ఉంది. ఇది కేవలం ఒక పండుగ కాదు, ఒక ఆలోచన, ఒక దృష్టికోణం. యేసు క్రీస్తు జననం తరువాత, తూర్పు దేశాల నుంచి వచ్చిన ముగ్గురు జ్ఞానులు ఆయనను దర్శించిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ ఈ రోజును పాటిస్తారు. దేవుడు తనను తాను సమస్త మానవాళికి పరిచయం చేసిన దినంగా ఈ ఎపిఫనీని విశ్వసిస్తారు.నిఎపిఫనీ అనే పదానికి అర్థం 'ప్రకటన' లేదా 'దర్శనం'. అంటే, యేసు క్రీస్తు కేవలం ఒక చిన్న గ్రామానికి, ఒక జాతికి పరిమితుడు కాదని, ప్రపంచమంతటికీ వెలుగుగా నిలుస్తాడని తెలియజేసిన రోజు ఇది. యూదులకు మాత్రమే కాదు, అన్యజనులకు కూడా ఆయన ఆశాకిరణమని ఈ సంఘటన ప్రతీకగా నిలుస్తుంది.నిని– నక్షత్రాన్ని అనుసరించిన విశ్వాసంనినిముగ్గురు జ్ఞానులు ఒక నక్షత్రాన్ని అనుసరించి దీర్ఘ ప్రయాణం చేసి శిశు యేసును చేరుకున్నారు. ఆ నక్షత్రం కేవలం ఆకాశంలో మెరిసిన వెలుగు కాదు. అది విశ్వాసానికి, ఆశకు, అన్వేషణకు ప్రతీక. జీవితంలో దారి తెలియక చీకట్లో ఉన్నప్పుడు, ఒక వెలుగు కోసం వెతకాల్సిందే అన్న సందేశాన్ని ఈ సంఘటన మనకు ఇస్తుంది. విశ్వాసం అనేది మూఢనమ్మకం కాదు, అది నిజాన్ని వెతికే ధైర్యం అని ఎపిఫనీ గుర్తు చేస్తుంది.నిని– కానుకల వెనుక ఉన్న అర్థంనినిజ్ఞానులు తీసుకొచ్చిన బంగారం, లోబాన్, మిర్రు సాధారణ కానుకలు కావు. బంగారం ఆయన రాజత్వాన్ని సూచిస్తే, లోబాన్ ఆయన దైవత్వానికి ప్రతీక. మిర్రు మాత్రం ఆయన మానవత్వాన్ని, భవిష్యత్తులో ఎదుర్కొనే బాధలను సూచిస్తుంది. ఈ మూడు కానుకలు యేసు జీవితం మొత్తం దిశను ముందుగానే తెలియజేసినట్లుగా భావిస్తారు. ఆనందం, త్యాగం, బాధ ఈ మూడు మానవ జీవితంలోని విడదీయలేని భాగాలని ఎపిఫనీ ద్వారా చర్చిలో బోధిస్తారు.నిని– ప్రపంచవ్యాప్తంగా పండుగగానినిపలు దేశాల్లో ఎపిఫనీ దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో జరుపుకుంటారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు, దీపాల వెలుగులో జరిగే సేవలు ఈ రోజుకు ప్రత్యేకతను తీసుకొస్తాయి. కొన్ని దేశాల్లో ఊరేగింపులు, సంప్రదాయ నాటకాలు నిర్వహిస్తారు. పిల్లలకు బహుమతులు ఇవ్వడం, కుటుంబ సమేతంగా వేడుకలు జరుపుకోవడం ద్వారా ఈ దినం ఆనందాన్ని పంచుతుంది.నిని– నేటి సమాజానికి ఇచ్చే సందేశంనినిఎపిఫనీ దినోత్సవం ఒక మతపరమైన ఆచారంగా మాత్రమే పరిమితం కావాల్సిన రోజు కాదు. ఇది విభజనలతో నిండిన నేటి సమాజానికి ఒక బలమైన సందేశం ఇస్తుంది. జాతి, మతం, దేశం అనే గోడల్ని దాటి ప్రేమ, ఐక్యత, మానవత్వం ముఖ్యమని చెబుతుంది. శాంతి అనేది మాటల్లో కాదు, మన ప్రవర్తనలో కనిపించాలన్న బోధనను అందిస్తుంది.నిని– చీకట్లో వెలుగు కావాల్సిన కాలంనినియుద్ధాలు, హింస, ద్వేషం పెరుగుతున్న ఈ కాలంలో ఎపిఫనీ దినోత్సవం ప్రాముఖ్యత మరింత పెరిగింది. చీకట్లో ఒక చిన్న వెలుగు కూడా మార్గం చూపగలదని ఈ రోజు గుర్తు చేస్తుంది. ఆ వెలుగు ప్రతి మనసులో వెలిగితేనే సమాజం మారుతుంది. ఇతరులను అర్థం చేసుకోవడం, అవసరంలో ఉన్నవారికి చేయూత ఇవ్వడం, ప్రేమను పంచడం  ఇవే ఎపిఫనీ యొక్క నిజమైన ఆచరణ.నిఎపిఫనీ అంటే కేవలం గతంలో జరిగిన ఒక దర్శనం కాదు. అది ఈ రోజుకీ, రేపటికీ అవసరమైన దృష్టి. ప్రతి మనిషి తనలోని వెలుగును గుర్తించి, మరొకరికి దారి చూపినప్పుడే ఈ దినోత్సవం సార్థకమవుతుంది.

# చట్టాలున్నా.. న్యాయం దూరమేనా?



**డెస్క్,** దేశంలో చట్టాలు ఎన్నో ఉన్నాయి. రాజ్యాంగం హక్కులు కల్పించింది. కోర్టులు, పోలీసు వ్యవస్థ, దర్యాప్తు సంస్థలు అన్నీ ఉన్నాయి. అయినప్పటికీ సామాన్యుడికి న్యాయం దక్కుతుందా? అనే ప్రశ్న నేడు సమాజంలో బలంగా వినిపిస్తోంది. బాధితుడు కోర్టు మెట్లెక్కేలోపే అలసిపోతున్నాడు. న్యాయం రావాల్సిన దశలో నిరాశే మిగులుతోంది. చట్టాలు ఉన్నా, అవి బలహీనులకు చేరడంలేదన్న భావన రోజురోజుకీ పెరుగుతోంది.నిన్యాయ ప్రక్రియలో జరిగే ఆలస్యాలు సామాన్యుడిని పూర్తిగా కుంగదీస్తున్నాయి. కేసు నమోదు నుంచి తీర్పు వరకు సంవత్సరాలు, దశాబ్దాలు పడుతోంది. సాక్ష్యాలు మాయమవుతున్నాయి, సాక్షులు వెనక్కి తగ్గుతున్నారు. ఒకప్పుడు న్యాయం కోసం పోరాడిన బాధితుడు, కాలక్రమేణా రాజీకి సిద్ధమవుతున్న దృశ్యాలు సాధారణమైపోయాయి. ఆలస్యం అయిన న్యాయం, అన్యాయంతో సమానమన్న మాట ప్రజల్లో మరింత బలపడుతోంది.నిపోలీసు వ్యవస్థపై కూడా అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫిర్యాదు తీసుకోవడంలో నిర్లక్ష్యం, ప్రభావశీలుల ఒత్తిళ్లకు లోబడటం, బాధితులకంటే నిందితుల పక్షాన వ్యవహరించారన్న ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. చట్టం అందరికీ సమానమని చెప్పే మాటలు కాగితాలకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. డబ్బు, అధికారం ఉన్నవారికి ఒక న్యాయండ లేనివారికి మరో న్యాయం అన్న భావన ప్రజల్లో బలంగా నాటుకుపోతోంది.నికోర్టులపై భారం రోజురోజుకీ పెరుగుతోంది. లక్షల సంఖ్యలో పెండింగ్ కేసులు న్యాయవ్యవస్థ సామర్థ్యాన్ని ప్రశ్నిస్తున్నాయి. న్యాయమూర్తుల కొరత, మౌలిక వసతుల లోపం, ప్రక్రియల క్లిష్టత సామాన్యుడిని దూరం చేస్తోంది. న్యాయం కోసం కోర్టు మెట్లెక్కడం అంటే ఖర్చు, సమయం, మానసిక ఒత్తిడిని భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో న్యాయం అందరికీ అందుతుందా? అనే సందేహాలు తలెత్తుతున్నాయి.నిచట్టాల అమలులో పారదర్శకత లోపించడం మరో ప్రధాన సమస్యగా మారింది. చట్టం ఉన్నా అమలు కావడం లేదు, అమలు చేసినా ఎంపిక చేసుకుని జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. కొన్ని ఘటనల్లో వేగంగా చర్యలు, మరికొన్ని ఘటనల్లో మౌనండ ఈ ద్వంద్వ వైఖరి వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తోంది. బాధితుడికి న్యాయం కంటే, అధికారుల వివరణలే ఎక్కువగా వినిపిస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.నిన్యాయం ఆలస్యం కావడం వల్ల సమాజంపై తీవ్ర ప్రభావం పడుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బాధితుల్లో ఆగ్రహం, అసంతృప్తి పెరుగుతోంది. చట్టాలపై నమ్మకం కోల్పోతే ప్రజాస్వామ్యమే బలహీనపడుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. న్యాయం దక్కదన్న భావన బలపడితే, ప్రజలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు కూడా వినిపిస్తున్నాయి.నిఇప్పటికైనా వ్యవస్థ మేల్కోవాల్సిన అవసరం ఉందన్న డిమాండ్ బలపడుతోంది. న్యాయ ప్రక్రియను వేగవంతం చేయడం, పోలీసు వ్యవస్థలో జవాబుదారీతనం పెంచడం, కోర్టుల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం వంటి సంస్కరణలు అత్యవసరమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చట్టాలు పుస్తకాలలో కాకుండా, బాధితుల జీవితాల్లో పనిచేయాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలంగా ఉంది.నిచివరికి సామాన్యుడు అడుగుతున్న ప్రశ్న ఒక్కటేడనిచట్టాలున్నా న్యాయం దూరమేనా? లేక న్యాయం నిజంగా అందరికీ దక్కే రోజు వస్తుందా?